నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY

ఆదివారం 01-11-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 188 రూ॥ 6.00

చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

అమాయకులు కాదు.. అవినీతి పరులు!?

సివిల్ సప్లైలో ఆ 72 మంది ఉద్యోగులు ఎవరు?

నీతిని వదిలేసి నిండా అవినీతిలో అధికారులు కురుకుపోయారు?

- పరువు పక్కన పెట్టి సంపాదనకు ఎగబడ్డారు?
- మిల్లర్లకు అక్రమాలు అలవాటు చేసి కమీషన్లకు మరిగారు?
- తమ చేతికి మట్టి అంటకుండా మిల్లర్లను దోషులను చేశారు?
- అధికారులే మిలర్లకు అవినీతి పాఠాలు నేర్పారు?
- అన్ని మేము చూసుకుంటామని మిల్లర్ల చేత అక్రమాలు చేయించారు?
- రూపాయికి కక్కుర్తి పడి మిల్లర్లు భారణా పంచారు?
- కింది స్థాయి నుంచి పై స్థాయి దాక అక్రమ ప్రసాదం పంచి పెట్టారు?
- పావలా మిగిలించుకొని మిల్లర్లు అక్రమార్కులయ్యారు?
- దోషులుగా మిగిలి కేసులదాకా తెచ్చుకున్నారు?
- అవినీతి బావులు తవ్వి కట్టలు నింపుకున్నారు!
- వందల కోట్లు కూడ బెట్టుకున్నారు!



మిల్లర్ల నుంచే అవినీతి సొమ్ము వసూలు చేస్తే సరిపోదు!

పొట్ట పగిలేంత తిన్న అధికారుల అవినీతి పుట్ట పగిలితే మేలు?

హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణలోని సివిల్‌సప్లయ్ శాఖలో పనిచేసే ఉద్యోగుల్లో చాలా మంది అమాయకులు కాదు. ఉద్యోగం తోపాటు సద్యోగం వెలగబెడుతున్న వాళ్లు చాలా మంది వున్నారు. నీతి అనే పేరుముందు అవిని చేర్చుకొని కోట్లు గడించిన వారున్నారు. పైకి అమాయకులుగా కనిపించినంత మాత్రాన సుద్దపూసలు ఎవ్వరూ లేరు. ఒకరో ఇద్దరో, పది మందో మంచి వాళ్లుంటే మాత్రం వాళ్లు మహానుభావులు. సివిల్ సప్లై శాఖలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల్లో పనిచేసే ఉద్యోగుల సంపాదన వింటనే గుండెలు అదిరిపోతాయి. కంప్యూటర్ ఆపరేటర్‌నుంచి మొదలు, ఉన్నత స్థాయి వరకు అంతా ఆమ్యామ్యాలు అందింత తింటున్న వాళ్లే... ఈ సంగతి మిల్లర్లు చెబుతున్న మాట. బైట వినిపిస్తున్న మాట. ఏసిబి పట్టుకున్న వాళ్ల ఆస్తులను చూస్తే తెలుసున్న మాట..నోట్ల కట్టలు చెబుతున్న మాటే. అవును తెలంగాణలోని జిల్లాలో సివిల్ సప్లై అధికారుల లీలలు వింటుంటే విచిత్రంగా వుంటుంది. వారి సంపాదన చూస్తే మతి పోతుంది. పెద్ద పెద్ద మిల్లర్ల సేవల్లో తరిస్తూ అధికారులు సంపాదనలో మునిగిపోతున్నారు. చిన్న చిన్న మిల్లర్లను మాత్రం చిదిమేస్తూ పెద్ద మిల్లర్లకు మేత వేస్తున్నారు. వాళ్ల నుంచి లంచాల రూపంలో వాటాలు పంచుకుంటున్నారు. ప్రభుత్వం లెక్కలు అడిగినప్పుడు చూసుకుందాం లే అన్నట్లు పదేళ్ల నుంచి పంచుకు తింటున్నారు. అంతకు ముందు నుంచే దోపిడీకి అధికారుల అలవాటు పడ్డారు. జిల్లాల వారిగా అధికారుల తీరుపై ప్రజలు కూడా ఆగ్రహంగా వుంటున్నారు. ఓ జిల్లాలో సివిల్ సప్లైశాఖలో పనిచేసే కాంట్రాక్టు కంపూటర్ ఆపరేటర్ పదేళ్లుగా ఒకే చోట పనిచేస్తున్నాడు. ఆదేశాఖలో తన సతీమణికి పర్మనెంటు ఉద్యోగం తెప్పించుకోగలిగాడు? ఇటు కంప్యూటర్ ఆపరేటర్, అటు ఉద్యోగి భార్యతో కలిసి సివిల్ సప్లై శాఖనే లూటీ చేస్తున్నాడు అనే ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు? అయినా పట్టించుకున్న వాళ్లు లేదు. బార్యాభర్తల దోపిడీని అడ్డుకున్న వాళ్లు లేరు? పై నుంచి కింది దాకా అధికారులు చేసేదంతా అదే దందా? అందుకే ఎవరికి కావాల్సినంత వాళ్లు మిల్లర్ల దగ్గర తీసుకుంటున్నారు? అనే విమర్శలు అనేకం వున్నాయి. ఇటీవల ఓ జిల్లాలో సివిల్ సప్లైలో పనిచేసిన ఓ ఉన్నత మహిళా అధికారి సొంత ఇల్లు నిర్మాణం చేసుకున్నారు? ఆ గృహ ప్రవేశానికి వెళ్లిన ఓ బడా మిల్లర్ ఏకంగా పావు కిలోబంగారం, ఓ పెద్ద కారు గిఫ్టుగా ఇచ్చినట్లు విపరీతమైన ప్రచారం జరుగుతోంది? మరో అధికారికి ఇదే మిల్లర్ మరో ఖరీదైన కారును ఇటీవలే గిఫ్టుగా ఇచ్చినట్లు వార్తలు కూడా వస్తున్నాయి? ఇక మరో జిల్లాలో ఓ మహిళా అధికారి లీలలు విచిత్రంగా వున్నాయి? తన భర్తతో కలిసి కోట్ల ఆస్తులు కూడబెట్టుకున్నట్లు వార్తలు రావడమే కాదు, ఓమిల్లర్‌తో సరస సల్లాపాల దాకా వ్యవహారం సాగుతున్నట్లు కూడా ఏకంగా కరపత్రాలు వెలువడ్డాయి. ఆమె వ్యవహారంపై కొంత మంది ఉన్నతాధికారులకు పిర్యాధు చేశారు. పదిహేను సంవత్సరాలుగా ఒకే చోట ఉద్యోగం చేస్తూ, ఓమిల్లర్‌తో సాన్నిహిత్యాన్ని పెంచుకొని తన కార్యాలయంలోనే చేయకూడని పనులు చేస్తున్నట్లు కూడా ఆరోపణలు అనేకం వచ్చాయి. దాంతో ఆ అధికారిపై వేటు పడింది. ఇక మరో జిల్లాలో ఓ అదికారికి చెందిన కూతురుకు విదేశాల్లో వైద్య విద్య సీటుకోసం అవసరమైనంత సొమ్మును మిల్లర్లు సమకూర్చినట్లు కూడా చెప్పుకుంటున్నారు. ఇటీవల ఏసిబి దాడుల్లో పట్టుబడిన ఉద్యోగి ఆస్థులు వంద కోట్లకుపైగా తేలాయంటే మిగతా అదికారుల ఆస్తులు అంచాన వేయెచ్చు? సివిల్ సప్లైశాఖలో అధికారుల మీద పిర్యాధులు చేసే వారు వుండదు. మిల్లర్లు తమ వ్యాపారం కోసం, అక్రమ సంపాదన కోసం అదికారులతో నిరంతరం సన్నిహిత సంబంధాలు నెరపాల్సి వుంటుంది. ప్రతిసారి అదికారులతో మిల్లర్లకు పని వుంటుంది. ఆరు నెలలకోసారి వచ్చే పంట తమ మిల్లులకు రావాలంటే అదికారుల ఆశీస్సులు మిల్లర్లకు మెండుగా వుండాలి. అందువల్ల అధికారులు ఆడింది ఆట పాడింది పాటగా మారింది. అయితే ఇదంతా జరగడానికి ముందు అదికారులు ఆడిన ఆట చాలా ఆసక్తిగా వుంటుంది. నిజానికి మిల్లర్లకు అక్రమాలు అలవాటు చేసిందే అధికారులు అని చెబుతుంటారు. ఉమ్మడి రాష్ట్రంలో సివిల్ సప్లై శాఖ అంటే పెద్దగా ప్రాదాన్యత వున్న శాఖ కాదు. ఆ శాఖలోకి ఆంద్రా నుంచి కూడా ఉద్యోగులు తెలంగాణకు వచ్చి పనిచేయాలంటే కూడా ఆసక్తిచూపేవారు కాదు. తెలంగాణ ఉద్యోగులకు కూడా పెద్దగా పని వుండేది కాదు. ఆ సమయంలో ప్రభుత్వం పనగట్టుకొని రైతుల నుంచి వడ్లు సేకరించే అవసరం వుండేది కాదు. మార్కెట్ యార్డుల్లో కూడా ప్రభుత్వ కొనుగోలు కన్నా, ప్రైవేటు వ్యక్తుల వ్యాపారాలే ఎక్కువగా సాగేవి. ఎప్పుడైనా పంటలు తడిసిపోయి వడ్లు ప్రైవేటు వ్యక్తులు, మిల్లర్లు కొనుగోల చేయని సందర్భాలలో మాత్రమే ప్రభుత్వం అప్పటి ప్రతిపక్షాల ఒత్తిడి మేరకు కొనుగోలు చేసేవి. అవి కూడా ఓ ఐదారు శాతం కూడా వుండేవి కాదు. ఎప్పుడైతే తెలంగాణ వచ్చిందో తెలంగాణలో పంటల విప్లవం మొదలైందో సివిల్ సప్లై శాఖలో అధికారులకు పని పెరిగింది. దాంతో ఆదాయం పెరిగే మార్గాల అన్వేషణ జరిగింది. ఇతర శాఖలో వున్నట్లు అంతో ఇంతో పెద్దగా అదనపు సంపాదన సివిల్ సప్లై శాఖలో వుండేది కాదు. తెలంగాణలో పంటల విస్తీర్ణం పెరడంతో రైతులకు పంటలే కాదు, సివిల్‌సప్లై శాఖ అధికారుల పంట కూడా పండింది. వద్దన్నా లెక్కలేనంత సంపాదన వచ్చి వారి జేబుల్లో పడడం మొదలైంది. కళ్ల ముందు అవినీతి చేసే అవకాశం వున్నప్పుడు ఏ అదికారి వదులుకోరు? అలాగే ఇక్కడ కూడా జరిగింది. మిల్లర్ల సంఖ్య పెరిగింది. వారిలోనూ పోటీ పెరిగింది. గతంలో మిల్లర్లుగా వున్న వాళ్లకు అత్యాశ పెరిగింది. పాత మిల్లుల స్థానంలో కొత్త కొత్త మిల్లులు ఏర్పాటు మొదలైంది. అప్పటి మిల్లర్లు కాస్తా బడా మిల్లర్లు అయ్యారు. అదికారుల సహాకారంతో మరింత ఎగుతూ వచ్చారు. అప్పటి నుంచి అదికారులు మిల్లర్లకు అక్రమాలు అలవాటు చేస్తూ వచ్చారు. తమ చేతికి మట్టి అంటకుండా మిల్లర్లను దోషులను చేస్తూ వచ్చారు. మిల్లర్లకు అధికారులే అవినీతి పాఠాలు నేర్పుతూ వచ్చారు. రూపాయికి కక్కుర్తిపడిన అదికారులు బారాణ పంచుతూ పావలాకే సంబుర పడుతూ వచ్చారు. మిల్లర్లు పై స్థాయి నుంచి కింద స్థాయి వరకు అక్రమ సంపాదన పంచుకుంటూ వచ్చారు. మొత్తంగా చూస్తే పావలా జేబులో పెట్టుకున్న మిల్లర్లు అక్రమార్కులయ్యారు. అదికారులు మాత్రం సుద్దపూసలుగా చెలామణి అవుతున్నారు. మిల్లర్లు దోషులయ్యారు. కేసులు ఎదుర్కొంటున్నారు. కేసులకు భయపడి పారిపోతున్నారు. జీవితం కకా వికలం చేసుకుంటున్నారు. కాని అదికారులు దర్జాలు వెగబెడుతున్నారు. మిల్లర్లకు మించి అదికారులు ఆస్తులు కూడబెట్టుకున్నారు. వందల కోట్ల సంపాదనకు ఎగబాకారు? అందువల్ల మిల్లర్ల నుంచి అక్రమ సంపాదన వసూలు చేస్తే సరిపోదు! అధికారులు కూడా తిన్నది కకిస్తేనే లెవలౌతుంది? అక్రమ సంపాదన అంతా బైట పడుతుంది. అవినీతి అధికారుల బండారం మొత్తం వెలుగులోకి వస్తుంది. పొట్ట పగిలేంత తిన్న అదికారుల పుట్ట పగలాంటే అదికారుల సంపాదన మీద కూడా దృష్టిపెట్టాలి. వారి పాపపు సంపాదన అంతా ప్రభుత్వం స్వాదీనం చేసుకోవాలి!!

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

నిష్పక్షపాత వార్తల నిజరూపం

22ND ANNIVERSARY

నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



ఆదివారం 01-11-2026 పేజీలు : 08 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 188 రూ॥ 6.00

చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

తెలంగాణ రైజింగ్-2047:

డాలర్ల వేటలో ఫ్యూచర్ సిటీ

ఢిల్లీ కర్టెన్ రైజర్ ఇచ్చిన ఉత్సాహం

కేంద్ర-రాష్ట్రాల జాయింట్ వ్యూహం

- ‘ఇన్వెస్ట్ తెలంగాణ 2026’ సరికొత్త రోడ్‌మ్యాప్
- సహకార సమాఖ్య స్ఫూర్తి
- రక్షణ, ఏరోస్పేస్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో కేంద్రం భరోసా
- పాత హామీల పెండింగ్ సవాళ్లు
- సంక్షేమ బడ్జెట్ భారం
- అంతర్-రాష్ట్ర పోటీ
- హామీలను ఆచరణలోకి తీసుకురాకపోతే కష్టం

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణను పారిశ్రామికంగా, ఆర్థికంగా అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వ్యూహం “ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026”. 2026 అక్టోబర్ 29న దిల్లీలో నిర్వహించిన కర్టెన్ రైజర్ ఈవెంట్‌తో ఈ సదస్సు సన్నాహాలు అధికారికం గా ఊపందుకున్నాయి. 2034 నాటికి ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా, మరియు 2047 నాటికి మూడు ట్రిలియన్ జీఎస్‌డీపీ సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం “తెలంగాణ రైజింగ్ 2047” విజన్‌ను ప్రకటించింది. 2026 డిసెంబర్ 7 నుండి 9 వరకు హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మక భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా ఈ గ్లోబల్ సమ్మిట్ జరగనుంది. ఇన్వెస్ట్ తెలంగాణ 2026 సదస్సు మరియు 1 ట్రిలియన్ ఎకానమీ లక్ష్య సాధనలో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం అత్యంత కీలకమైన అంశం. ప్రస్తుతం భారతదేశ జీడీపీలో తెలంగాణ వాటా దాదాపు 5% గా ఉంది. 2047 నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే కేంద్ర ప్రభుత్వ ‘వికసిత్ భారత్’ లక్ష్యంలో భాగంగా.. తెలంగాణ తన వాటాను 10% కి పెంచాలని (అంటే 3 ట్రిలియన్ల జీఎస్‌డీపీ) లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్ర ప్రగతి ద్వారానే దేశ ప్రగతి సాధ్యమనే ‘కో-ఆపరేటివ్ ఫెడరలిజం’ సూత్రం ఆధారంగా కేంద్రం ఈ సదస్సుకు పూర్తి మద్దతు ప్రకటిస్తోంది. ‘ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026’ కర్టెన్ రైజర్ ఈవెంట్ 2026 అక్టోబర్ 29, గురువారం నాడు జరి గింది. న్యూదిల్లీలోని తాజ్ ప్యాలెస్ హోటల్‌లో జరిగిన ఈ ప్రతిష్టాత్మక ప్రమోషనల్ ఈవెంట్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులతో పాటు వివిధ దేశాల రాయబారులు, గ్లోబల్ కంపెనీల సీఈఓలు పాల్గొన్నారు. తెలంగాణను గ్లోబల్ మ్యాప్‌లో నిలబెట్టేందుకు, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించేందుకు మోదీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి నడుస్తుందని పీయూష్ గోయల్ భరోసా ఇచ్చారు. ముఖ్యంగా లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, రక్షణ, మరియు ఐటీ రంగాల్లో కేంద్ర-రాష్ట్రాల జాయింట్ ప్రమోషన్ ఉండబోతోంది.

లైఫ్ సైన్సెస్ అండ్ ఫార్మాస్యూటికల్స్

భారతదేశ మొత్తం ఫార్మాస్యూటికల్స్ ఉత్పత్తిలో 40% వాటా ఒక్క తెలంగాణ (హైదరాబాద్) నుండే వస్తోంది. బయోటెక్నాలజీ ఎగుమతుల్లో రాష్ట్రం 6.3 బిలియన్ డాలర్ల మార్కును దాటింది. ప్రభుత్వం 25 బిలియన్ డాలర్ల పెట్టుబడులు మరియు 2030 నాటికి 5 లక్షల కొత్త ఉద్యోగాల సృష్టిని లక్ష్యంగా పెట్టుకుని నూతన లైఫ్ సైన్సెస్ పాలసీని ప్రకటించింది. హైదరాబాద్‌ను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా ప్రమోట్ చేయడంలో కేంద్ర ప్రభుత్వ ‘ఇన్వెస్ట్ ఇండియా’ విభాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామిగా చేసుకుంది. జీనోమ్ వ్యాలీ విస్తరణకు, ఫ్యూచర్ సిటీలో రాబోయే ప్రత్యేక హెల్త్‌కేర్ అండ్ లైఫ్ సైన్సెస్ జోన్‌కు కేంద్రం గ్లోబల్ నెట్‌వర్కింగ్ సపోర్ట్ అందిస్తోంది.

ఏరోస్పేస్ అండ్ స్పేస్ టెక్నాలజీ

తెలంగాణ ఏరోస్పేస్ రంగానికి సంబంధించి రికార్డు స్థాయిలో 103% ఎగుమతుల వఅద్ధి (సీఏజీఆర్) నమోదైంది. రాష్ట్ర ఏరోస్పేస్ ఎగుమతులు రూ. 30,742 కోట్లకు చేరాయి. హైదరాబాద్ లో ఇప్పటికే శాఫ్రాన్, లాక్‌హీడ్ మార్టిన్, బోయింగ్ వంటి గ్లోబల్ సంస్థలు తయారీ కేంద్రాల ను కలిగి ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ ‘మేక్ ఇన్ ఇండియా’ మరియు జాతీయ ఎగుమతుల డ్రైవ్ కు అనుగుణంగా అంతర్జాతీయ మార్కెట్లలో తెలంగాణను ఏరోస్పేస్ సప్లై చైన్ హబ్‌గా ఉమ్మడి గా ప్రమోట్ చేస్తున్నారు.

రక్షణరంగం

రక్షణ రంగానికి సంబంధించి తెలంగాణ వార్షిక ఎగుమతులు 3.7 బిలియన్ డాలర్లకు పైగా

ఉన్నాయి. డీఆర్‌డీఓ, హెచ్‌ఏఎల్, బీడీఎల్, మిధాని (మిశ్రమధాతు నిగమ్) వంటి కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక రక్షణ సంస్థలకు హైదరాబాద్ ప్రధాన నిలయం. డిసెంబర్ 7-9 తేదీలలో ఫ్యూచర్ సిటీలో మొదటిసారిగా నిర్వహించబోయే ఈ మెగా డిఫెన్స్ ఎక్స్‌పోకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ సంపూర్ణ అధికారిక మద్దతును ఇస్తోంది. ఇందులో 100కు పైగా అంతర్జాతీయ, దేశీయ రక్షణ రంగ కంపెనీలు పాల్గొనబోతు న్నాయి. రక్షణ రంగంలో దేశాన్ని స్వయంసద్ధంగా మార్చాలనే కేంద్ర వ్యూహంలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వం త్వరలో తీసుకురానున్న “ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ 2.0” ద్వారా టాటా గ్రూప్, భారత్ ఫోర్జ్, స్కైరూట్ ఎయిరోస్పేస్ వంటి ప్రైవేట్ భాగస్వామ్యాలను కేంద్రం-రాష్ట్రం కలిసి ప్రోత్సహిస్తున్నాయి.

సమాచార సాంకేతిక రంగం అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్

తెలంగాణ ఐటీ ఎగుమతులు 35 బిలియన్ డాలర్లు దాటాయి. 10 లక్షలకు పైగా సాఫ్ట్‌వేర్ నిపుణులతో దేశంలోనే అత్యుత్తమ టాలెంట్ పూల్ కలిగిన రాష్ట్రాల్లో ఇది 3వ స్థానంలో ఉంది. హైదరాబాద్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కు కేరాఫ్ అ డ్రస్‌గా మారుతోందని దిల్లీ వేదికగా కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ కొనియాడారు. భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్మిస్తున్న ప్రత్యేక ‘ఏఐ సిటీ’ అభివఅద్ధి కోసం, అలాగే క్వాంటం కంప్యూటింగ్, సెమీకండక్టర్ రంగాలు మరియు డ్రోన్ టెక్నాలజీ పరిశ్రమలను ఆకర్షించేందుకు కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ మరియు రాష్ట్ర ఐటీ శాఖ సంయుక్తంగా అంతర్జాతీయ రోడ్‌షోలను నిర్వహిస్తు న్నాయి.

దిల్లీ ఈవెంట్‌లో రాష్ట్ర ప్రతినిధులు మాట్లాడుతూ, “తెలంగాణ రైజింగ్ 2047 విజన్ అనేది కేం ద్ర ప్రభుత్వ వికసిత్ భారత్ 2047 లక్ష్యానికి తెలంగాణ అందిస్తున్న అతిపెద్ద భాగస్వామ్యం” అని స్పష్టం చేశారు. కేంద్రం స్థిరమైన పారిశ్రామిక విధానాలు, జాతీయ రహదారుల అనుసం ధానతను కల్పిస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం టీజీ-ఐపాస్? ద్వారా 15 రోజుల్లోనే చట్టబద్ధమైన అ నుమతులు ఇస్తూ ఇన్వెస్టర్లకు “సింగిల్ విండో - డబుల్ గ్రోత్” భరోసాను ఇస్తోంది.

రాజకీయ సమీకరణాలు వర్సెస్ ఆర్థిక ప్రయోజనాలు

కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నాయి. సాధారణంగా ఇటువంటి భిన్న రాజకీయ పరిస్థితులు ఉన్నప్పుడు ప్రాజెక్టుల అనుమతులు, నిధుల విడుదల లేదా పన్ను రాయితీల విషయంలో రాజకీయ లాబీయింగ్ అడ్డంకిగా మారుతుంది. దిల్లీ కర్టెన్ రైజర్ వేదికపై పీయూష్ గోయల్, రేవంత్ రెడ్డి కలిసి కనిపించడం ఒక సానుకూల సంకేతమే అయినా, ఈ ఉమ్మడి ఉత్సాహం కేవలం సదస్సు ప్రచారానికే పరిమితమా? లేక క్షేత్రస్థాయి ప్రాజెక్టుల అమలు వరకు కొనసాగుతుందా అనేది అతిపెద్ద ప్రశ్న. కేంద్రం సంపూర్ణ మద్దతు ఇస్తోందని నిరూపించుకోవడానికి కేవలం కొత్త లాజిస్టిక్ కారిడార్లు మాత్రమే సరిపోవు. దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం (2014) హామీలను నెరవేర్చడం కేంద్రానికి పెద్ద సవాలు. తెలంగాణ పారిశ్రామికీకరణకు బయ్యారం ఉక్కు కర్మాగారం కీలకమైనా ఇప్పటికీ దీనిపై స్పష్టత లేదు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని కేవలం వ్యాగన్ రిపేర్ వర్క్‌షాప్‌గా కాకుండా పూర్తి స్థాయి కోచ్ ఫ్యాక్టరీగా మార్చాలనే డిమాండ్ నెరవేరాల్సి ఉంది. కొత్తగా వచ్చే ప్రైవేట్ పె ట్టుబడుల కోసం కేంద్ర-రాష్ట్రాలు ఉమ్మడిగా రోడ్‌షోలు నిర్వహిస్తున్నప్పుడు, ఈ పాత ప్రభుత్వ ప్రాజెక్టుల విషయంలో కేంద్రం ఎంతవరకు నిధులు సమకూరుస్తుందనేది రాష్ట్ర ఆర్థిక ప్రగతిని ని ర్దేశిస్తుంది. కేంద్రంలో ఒక పార్టీ, రాష్ట్రంలో మరో పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సాధారణంగా నిధుల విడుదల లేదా ప్రాజెక్టుల అనుమతుల్లో జాప్యం జరుగుతుందనే విమర్శలు ఉంటాయి. అయితే, ఇన్వెస్ట్ తెలంగాణ సదస్సు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకే వేదికపైకి రావడం ఒక సానుకూల సంకేతం. ఈ భాగస్వామ్యం కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, విభజన చట్టం హామీలైన బయ్యారం ఉక్కు కర్మాగారం, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ వంటి పెండింగ్ ప్రాజెక్టుల పునరుద్ధరణకు మరియు పన్ను మినహాయింపుల సాధనకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతవరకు కేం ద్రంపై ఒత్తిడి తెచ్చి ఒప్పించగలదనేది ఇక్కడ ప్రధానం.

అంతర్ రాష్ట్ర పోటీ

ప్రస్తుతం అంతర్జాతీయ కంపెనీలు చైనాకు ప్రత్యామ్నాయంగా భారత్ వైపు చూస్తున్నాయి (చైనా+1 వ్యూహం). అయితే ఈ పెట్టుబడులను ఆకర్షించే రేసులో తెలంగాణ కేవలం వియత్నాం లేదా థాయ్‌లాండ్ వంటి దేశాలతోనే కాకుండా, పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ (ఏపీ), కర్ణాటక, గుజ రాత్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలతో పోటీ పడాల్సి వస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం పారిశ్రామిక సబ్సిడీలను పెంచడం, కర్ణాటక ఇప్పటికే ఐటీ/జీసీసీ లలో అగ్రస్థానంలో ఉండటంతో... కేంద్ర ప్రభుత్వం ఏ రాష్ట్రానికి ఎంతవరకు సమాన ప్రాధాన్యత ఇస్తుందనేది కీలకం. కేంద్రం గుజరాత్ గిఫ్ట్ సిటీ కి ఇస్తున్న తరహా మెగా పన్ను మినహాయింపులను హైదరాబాద్ ‘ఫ్యూచర్ సిటీ’ కి కూడా ఇప్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఎంతవరకు ఒత్తిడి తెచ్చి ఒప్పించగలదనేది ఇక్కడ అసలైన సవాలు. వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులు, రీజినల్ రింగ్ రోడ్ , హై-స్పీడ్ రైల్ కారిడార్లు వంటి మెగా ప్రాజెక్టులకు కేంద్ర-రాష్ట్రాల ఉమ్మడి నిధుల భాగస్వామ్యం అవసరం. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ఒకవైపు ఆరు గ్యారెంటీల వంటి భారీ సంక్షేమ పథకాలకు నిధులు కేటాయిస్తూ, పెరుగుతున్న అప్పుల భారంతో ఉంది. ఇటువంటి తరుణంలో కేంద్రం వాటా మినహా రాష్ట్రం భరించాల్సిన 50% లేదా 40% ప్రాజెక్ట్ వ్యయాన్ని మౌలిక వసతుల కోసం సకాలంలో విడుదల చేయగలదా? సంక్షేమానికి, పారిశ్రామిక అభివఅద్ధికి మధ్య సమతుల్యత ఎలా సాధిస్తుంది అనేది పెద్ద ఆర్థిక సవాలు.

“కేంద్ర-రాష్ట్రాల భాగస్వామ్యం అనేది కేవలం ‘రాజకీయ ఒప్పందం’ కాకూడదు, అదొక ‘ఆర్థిక అనివార్యత’. భారతదేశం వి5 ట్రిలియన్ లేదా 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలంటే తెలంగాణ వంటి వృద్ధి ఇంజన్లు వేగంగా పరిగెత్తాలి. కేంద్రం ఇస్తున్న డిఫెన్స్, లాజిస్టిక్స్ మద్దతును రాష్ట్ర ప్రభుత్వం తన టీజీ-ఐపాస్ 2.0 వేగంతో జోడించి, బ్యూరోక్రసీ అడ్డంకులను తొలగించినప్పుడే ఈ సవాళ్లను అధిగమించి నిజమైన సమాఖ్య స్ఫూర్తితో 1 ట్రిలియన్ డాలర్ల లక్ష్యాన్ని అందుకోగలదు”.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

Telangana Rising–2047:

A 'Future City' in pursuit of Global Investment

- Momentum from the Delhi Curtain-Raiser
- A Joint Strategy Between the Centre and the State
- 'Invest Telangana 2026' – A New Roadmap
- The Spirit of Cooperative Federalism
- Assurance of Support from the Centre in Defence, Aerospace, and Life Sciences
- Challenges Posed by Pending Commitments
- The Burden of a Welfare-Oriented Budget
- Inter-State Competition
- The Risk of Failing to Translate Promises into Action

NetiDhathri , Hyderabad :

"Invest Telangana Global Summit 2026" is a strategic initiative launched by the State government with the ambitious goal of positioning Telangana as a global leader in the industrial and economic landscape. Preparations for the summit officially gained momentum following a curtain-raiser event held in Delhi on October 29, 2026. The government has unveiled its "Telangana Rising 2047" vision, aiming to become a one-trillion-dollar economy by 2034 and achieving a Gross State Domestic Product (GSDP) of three trillion dollars by 2047. The global summit is scheduled to take place from December 7 to 9, 2026, at the prestigious 'Bharat Future City' in Hyderabad. The partnership between the Central and State governments is a critical factor in the success of the 'Invest Telangana 2026' summit and the realization of the one-trillion-dollar economy goal. Currently, Telangana contributes approximately 5% to India's total GDP. As part of the Central Government's 'Viksit Bharat' (Developed India) vision—which aims to transform the nation into a $30 trillion economy by 2047—Telangana has set a target to contribute 10% to this goal, translating to a Gross State Domestic Product (GSDP) of $3 trillion. The Centre has extended its full support to this initiative, guided by the principle of 'cooperative federalism,' which posits that national progress is achieved through the progress of individual states. A curtain-raiser event for the 'Invest Telangana Global Summit 2026' was held on Thursday, October 29, 2026. This prestigious promotional event, hosted at the Taj Palace Hotel in New Delhi, was attended by Telangana Chief Minister A. Revanth Reddy, Union Minister for Commerce and Industry Piyush Goyal, and Telangana's Minister for IT and Industries Duddilla Sridhar Babu, alongside various ambassadors and CEOs of global corporations. Piyush Goyal assured that the Modi government would work in tandem with the state government to elevate Telangana's global standing and attract international investment. Specifically, the Centre and the State will collaborate on joint promotional efforts in sectors such as life sciences, aerospace, defense, and IT.

Life Sciences & Pharmaceuticals

Telangana (Hyderabad) alone accounts for 40% of India's total pharmaceutical production. The state has surpassed the $6.3 billion mark in biotechnology exports. The government has announced a new Life Sciences Policy, targeting $25 billion in investments and the creation of 500,000 new jobs by 2030. The state government has partnered with 'Invest India'—an initiative of the central government—to promote Hyderabad as a global life sciences hub. The central government is providing global networking support for the expansion of Genome Valley and the upcoming dedicated Healthcare and Life Sciences zone within the 'Future City' project.

Aerospace & Space Technology

Telangana has recorded a remarkable 103% Compound Annual Growth Rate (CAGR) in aerospace exports, with the state's aerospace exports reaching ₹ 30,742 crore. Global corporations such as Safran, Lockheed Martin, and Boeing already have manufacturing facilities in Hyderabad. In alignment with the central government's 'Make in India' initiative and the national export drive, the state is being jointly promoted as an aerospace supply chain hub for international markets.

Defense Sector

Telangana's annual exports in the defense sector exceed $3.7 billion. Hyderabad serves as a major hub for prestigious central government defense organizations, including DRDO, HAL, BDL, and Midhani (Mishra Dhatu Nigam). The Union Ministry of Defence is extending full official support to a mega defense expo—the first of its kind—scheduled to be held from December 7–9 in 'Future City.' Over 100 international and domestic defense companies are set to participate. As part of the central government's strategy to achieve self-reliance in the defense sector, both the central and state governments are fostering private-sector partnerships—involving companies like the Tata Group, Bharat Forge, and Skyroot Aerospace—through the upcoming "Aerospace and Defence Policy 2.0" to be introduced by the state government.

Information Technology and Emerging Technologies

Telangana's IT exports have surpassed $35 billion. With over a million software professionals, the state ranks third in the country in terms of its talent pool. Speaking in Delhi, Union Minister Piyush Goyal lauded Hyderabad, noting that it is emerging as a key hub for Global Capability Centers (GCCs) and Artificial Intelligence (AI). The Union Ministry of Commerce and the State IT Department are jointly conducting international roadshows to promote the development of a dedicated 'AI City'—part of the 'Future City' project—and to attract investment in sectors such as quantum computing, semiconductors, and drone technology.

At the event in Delhi, state representatives emphasized that the "Telangana Rising 2047" vision serves as a major contribution from the state toward the Union Government's "Viksit Bharat 2047" (Developed India 2047) goal. While the Centre provides stable industrial policies and national highway connectivity, the state government—through its 'TG-iPASS' (Telangana State Industrial Project Approval and Certification System)—ensures statutory clearances within 15 days, offering investors the promise of a "Single Window for Double Growth."

Political Dynamics vs. Economic Interests

The NDA government is in power at the Centre, while the Congress party holds power in the state. Generally, in such complex political landscapes, political lobbying can become an obstacle when it comes to project approvals, the release of funds, or tax concessions. While the appearance of Piyush Goyal and Revanth Reddy together at the 'curtain-raiser' event in Delhi is a positive sign, the crucial question remains: is this shared enthusiasm limited merely to promoting the summit, or will it extend to the actual implementation of projects on the ground? New logistics corridors alone are not enough to prove that the Centre is providing full support. A major challenge for the Centre lies in fulfilling the commitments made under the Andhra Pradesh Reorganisation Act (2014), which have remained pending for a decade. Although the Bayyaram Steel Plant is vital for the industrialisation of Telangana, there is still no clarity regarding it. Furthermore, the demand to upgrade the Kazipet facility—currently envisioned as a wagon repair workshop—into a full-fledged coach factory remains unaddressed. As the Centre and the State jointly conduct roadshows to attract new private investment, the extent to which the Centre provides funding for long-standing government projects will largely determine the State's economic progress. It is often argued that when different parties are in power at the Centre and in a State, delays in the release of funds or the granting of project approvals tend to occur.

Nevertheless, the fact that the Central and State governments have come together on the same platform for the 'Invest Telangana' summit is a positive development. The core issue here is not limited to mere rhetoric; rather, it hinges on the extent to which the state government can exert pressure on—and successfully persuade—the Centre to revive pending projects guaranteed under the Reorganization Act, such as the Bayyaram Steel Plant and the Kazipet Coach Factory, and to secure tax exemptions.

Inter-State Competition

Currently, international companies are looking toward India as an alternative to China (the "China+1" strategy). In the race to attract these investments, Telangana must compete not only with countries like Vietnam or Thailand but also with neighboring Indian states such as Andhra Pradesh, Karnataka, Gujarat, and Maharashtra. With the new government in Andhra Pradesh increasing industrial subsidies, and Karnataka already holding a leading position in the IT and GCC (Global Capability Center) sectors, the extent to which the central government prioritizes each state becomes crucial. A key challenge for the Telangana state government lies in its ability to pressure and persuade the Centre to grant "mega" tax exemptions—similar to those provided to Gujarat's GIFT City—for Hyderabad's proposed "Future City." Furthermore, mega-projects such as the airports in Warangal and Adilabad, the Regional Ring Road, and high-speed rail corridors require joint funding from both the central and state governments. At present, the Telangana government is burdened by rising debt while simultaneously allocating significant funds toward large-scale welfare initiatives, such as the "Six Guarantees." In this context, a major economic challenge arises: can the state, in addition to the Centre's contribution, timely allocate its own share—ranging from 40% to 50% of the project costs—toward infrastructure development? Striking a balance between welfare commitments and industrial growth remains a significant fiscal challenge. "The partnership between the Centre and the States should not merely be a 'political agreement'; it is an 'economic necessity.' For India to grow into a $5 trillion or $10 trillion economy, growth engines like Telangana must accelerate rapidly. Only when the State government integrates the support provided by the Centre—in areas such as defense and logistics—with the momentum of its own 'TS-iPASS 2.0' framework, and removes bureaucratic hurdles, can it overcome these challenges and—in the true spirit of federalism—achieve the $1 trillion target."

సొంత బిడ్డల్లా ఎద్దులపై ప్రేమ..రైతు అనుబంధానికి నిదర్శనం!

▶▶వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా వెళ్తున్న ఎద్దులు..

▶▶పరకాల మండలం నాగారం గ్రామంలో అరుదైన దృశ్యం

పరకాల, నేటిధాత్రి: నేటి ఆధునిక కాలంలో వ్యవసాయంలో యంత్రాల వినియోగం పెరుగుతున్నప్పటికీ,పశువులపై రైతులకు ఉండే ప్రేమ,అనుబంధం మాత్రం తగ్గడం లేదు.ఇందుకు నిదర్శనంగా పరకాల మండలంలోని నాగారం గ్రామంలో ఓ ఆసక్తికరమైన సంఘటన చోటుచేసుకుంది.నాగారం గ్రామానికి చెందిన రైతు మాచబోయిన రవి తన వ్యవసాయ పనుల కోసం ఎద్దులను పెంచుకుంటూ వాటిని సొంత బిడ్డల్లా చూసుకుంటున్నారు.పరకాల–నాగారం ప్రధాన రహదారి సమీపంలో తన వ్యవసాయ బావి ఉండటంతో,ఎప్పుడు వదిలినా ఆ ఎద్దులు నేరుగా తన వ్యవసాయ బావి వద్దకు చేరుకుంటాయని రవి తెలిపారు.దారిలో వాహనాలు,మనుషులు ఎదురైనా ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా పక్కకు జరిగి తమ దారిన తాము వెళ్తాయని పేర్కొన్నారు.ఎవరికీ ఎలాంటి ఆటంకం కలిగించకుండా,ప్రమాదాలకు తావులేకుండా నడుచుకుంటూ తమ గమ్యస్థానానికి చేరుకోవడం వాటి ప్రత్యేకత అని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.వ్యవసాయ పనుల్లో తనకు ఎంతో సహకరిస్తున్న ఈ ఎద్దులను కేవలం పశువులుగా కాకుండా సొంత కుటుంబ సభ్యులుగా భావిస్తానని రవి తెలిపారు.రైతుకు,పశువులకు మధ్య ఉండే విడదీయలేని అనుబంధానికి ఈ ఘటన అద్దం పడుతోంది.ఆధునిక వాహనాల రాకపోకల మధ్య కూడా ఎద్దులు తమ దారిని తాము గుర్తించుకుంటూ వెళ్లడం స్థానికులను ఆకట్టుకుంటోంది.ఈ దృశ్యం ప్రస్తుతం పలువురి దృష్టిని ఆకర్షిస్తోంది.

ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయం: ఎన్. ధనుంజయ

▶▶సాయిబాబా నగర్ చౌరస్తాలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీకి ఘన నివాళులు

రాజేంద్రనగర్, నేటిధాత్రి: భారత మాజీ ప్రధానమంత్రి, దివంగత ఇందిరా గాంధీ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కాటేదాన్ మైలార్దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్. ధనుంజయ అన్నారు. ఇందిరా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం డివిజన్ పరిధిలోని సాయిబాబా నగర్ చౌరస్తాలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ధనుంజయ మాట్లాడుతూ దేశ ప్రధానిగా ఇందిరా గాంధీ దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం విశేష కృషి చేశారని కొనియాడారు. దేశ సమగ్రత, ఐక్యత, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ఆమె చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. ఆమె ఆశయాలు, ఆలోచనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో, క్రమశిక్షణతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టి. ప్రేమ్ గౌడ్, సోమ శ్రీనివాస్, గోపి, జైపాల్, బాషా శ్రీనివాస్, గట్టయ్య, జగదీష్, మామిడి శెట్టి శ్రీనివాస్, అనంతం గౌడ్, యాదిరెడ్డి, ఎల్లప్ప, బాబురావు, యంజాల రాజు, పవన్ నేత, సురేష్, ఆంజనేయులు గౌడ్, ఏసు, రాజు ముదిరాజ్, రాయుడు, శరణమ్మ, లావణ్య, మణెమ్మ, అశ్విని, పుష్పమ్మ, అన్నపూర్ణ, సునీత తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాంస్కృతిక పోటీల్లో రంగంపేట ఉపాధ్యాయురాలు విద్యావతి ప్రతిభ

▶▶రాష్ట్రస్థాయిలో ఆల్‌రౌండర్‌గా గుర్తింపు..ప్రశంసాపత్రం అందజేత

హన్మకొండ, నేటిధాత్రి: ఉపాధ్యాయ వృత్తిలో విద్యాబోధనతో పాటు కళారంగంలోనూ తనదైన ప్రతిభను చాటుకుంటూ హన్మకొండ జిల్లా రంగంపేట ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు , జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఇనుముల విద్యావతి ప్రశంసలు అందుకున్నారు. 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఉపాధ్యాయుల సాంస్కృతిక పోటీల్లో ఆమె పలు విభాగాల్లో ఉత్సాహంగా పాల్గొని తన ప్రతిభను నిరూపించుకున్నారు. కర్ణాటక సంగీత గాత్రం, జానపద సోలో, జానపద బృందగానం, లఘు నాటిక తదితర విభాగాల్లో పాల్గొని తన కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. వివిధ కళారూపాల్లో ప్రతిభ కనబరుస్తూ అన్ని విభాగాల్లో చురుకైన పాత్ర పోషించడంతో నిర్వాహకులు ఆమెను ఆల్‌రౌండర్‌గా అభినందించి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. విద్యాబోధనతో పరిమితం కాకుండా సంగీతం, జానపద కళలు, నాటక రంగాల్లోనూ ప్రతిభను ప్రదర్శించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి నెహ్రూ, తోటి ఉపాధ్యాయులు విద్యావతిని ప్రత్యేకంగా అభినందించారు. ఆమె సాధించిన గుర్తింపు పాఠశాలకు, ఉపాధ్యాయ సమాజానికి గర్వకారణమని హర్షం వ్యక్తంచేశారు. విద్యావతి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఉపాధ్యాయులు, విద్యావేత్తలు ఆకాంక్షించారు.

ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యంగా నవంబర్ 2న బీజేపీ భారీ 'మహా పాదయాత్ర'

▶▶ముఖ్య అతిథిగా -కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరు...

▶▶జిల్లా నుంచి వేలాదిగా తరలి రావాలి...

▶▶ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి...

పటాన్‌చెరు, నేటిధాత్రి: రాజ్యాంగ సంస్థలను అప్రతిష్ఠపాలు చేస్తూ, స్వార్థ రాజకీయాల కోసం కాంగ్రెస్ పార్టీ సాగిస్తున్న దిగజారుడు, కుట్రపూరిత రాజకీయాలను తిప్పికొట్టే సమయం ఆసన్నమైందని ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. ఈనెల 2న బిజెపి ఆధ్వర్యంలో చేపట్టే మహా పాదయాత్ర కార్యక్రమ జిల్లా సన్నాహక సమావేశం సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ అంజిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ అత్యున్నత రాజ్యాంగ సంస్థలను అప్రతిష్ఠపాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆడుతున్న విష రాజకీయాలను, తప్పుడు ప్రచారాలను ప్రజలు గమనిస్తున్నారని, ప్రజాస్వామ్య ముసుగులో సాగుతున్న అరాచకత్వాన్ని తుదముట్టించేందుకు ప్రతి ఒక్కరూ చైతన్యవంతులై ముందుకు కదలాలన్నారు. దేశాన్ని భ్రష్టుపట్టే కుట్రలను తిప్పికొట్టే ఈ మహా సంగ్రామానికి ఉక్కు సంకల్పం కలిగిన దేశ హోంమంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని తెలిపారు. జిల్లా నుంచి పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఈ పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. నిజాం కాలేజ్, బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి మొజంజాహీ మార్కెట్ వరకు పాదయాత్ర ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి, జిల్లా ఇంచార్జి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రవీందర్, నరేన్ దేశ్‌పాండే తదితరులు పాల్గొన్నారు.

భారతదేశ ఉక్కు మహిళ ఇందిరాగాంధీ



▶▶సంక్షేమం, అభివృద్ధికి మారుపేరు ఇందిర పాలన..

▶▶ఇందిరా గాంధీ స్ఫూర్తితో తెలంగాణలో కాంగ్రెస్ పాలన : నీలం మధు ముదిరాజ్..

పాటన్‌చేరు, నేటిధాత్రి: తన పరిపాలన దక్షతతో భారత దేశ ఉక్కుమహిళగా పేరుగాంచిన వీరవనిత మాజీ ప్రధాని భారతరత్న ఇందిరాగాంధీ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం ఇందిరాగాంధీ వర్ధంతి పురస్కరించుకొని చిట్కూల్ లోని ఆయన నివాసంలో, దేశ ప్రజలకు ఆమె అందించిన సంక్షేమాని స్మరించుకుంటూ ఆమె చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ పేదలకు సంక్షేమం, అభివృద్ధిని దగ్గరికి చేసి భారతీయుల గుండెలో పదిలంగా నిలిచిపోయారని తెలిపారు. ఆనాడు ఆ మహానేత ముందు చూపుతో చేపట్టిన సంక్షేమ పథకాల ఫలితంగా దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఇందిరమ్మ పాలన స్ఫూర్తితో తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తూ అన్ని వర్గాలకు సంక్షేమాన్ని, అభివృద్ధిని అందిస్తుందని వివరించారు.

ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుల రెండో రోజు నిరసన.

చిట్యాల, నేటిధాత్రి: తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం ఏం ఎస్ జె ఏ సి రెండవ రోజు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు,కార్యక్రమంలో భాగంగా నేడు టీజీఎంఎం ఎస్ చిట్యాలమండలం కేంద్రంలో ని ఆదర్శ పాఠశాలలో భోజన విరామ సమయంలో ఏం ఎస్ జె ఏ సి స్టీరింగ్ కమిటీ సభ్యులు లివాసలవెంకటేశ్వర్లులిఆధ్వర్యంలో ఉపాధ్యాయులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. ఉద్యోగుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, తమ డిమాండ్లను నెరవేర్చాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కోరారు.దీనికి సంబంధించిన వివరాలు 0 1 0 స్కూల్స్ విలీనం. ప్రమోషన్స్,రిక్రూట్మెంట్ కొత్త నియామకాలు సిపిఎస్ అమౌంట్ సెటిల్మెంట్ డబ్బు పరిష్కారం, డి ఎ బకాయిల చెల్లింపు, టీజీటీల నోషనల్ సర్వీస్, హెల్త్ కార్డులు,హవర్లీ బేస్ ఉపాధ్యాయుల వేతనాల పెంప. ఒకేషనల్ ట్రైనర్లకు మినిమం టైం స్కేల్, 6సకాలంలో వేతనాలు అందించడంవంటి డిమాండ్ లు నెరవేర్చలని అన్నారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సేవలను క్రమబద్ధీకరించాలి

▶▶సమ్మె చేస్తున్న ఉద్యోగులకు మైస ఉపేందర్ మాదిగ సంఘీభావం

పరకాల, నేటిధాత్రి: జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట 19 రోజులుగా సమ్మె చేస్తున్న ఎన్‌హెచ్ఎం ఉద్యోగులకు మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మైస ఉపేందర్ మాదిగ సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత,ఆరోగ్య బీమా,వేతనాల పెంపు,వార్షిక ఇంక్రిమెంట్లు,పీఆర్సీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.సమాన పనికి సమాన వేతనం కల్పించడంతోపాటు ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సేవలను క్రమబద్ధీకరించి,వారి న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.

కాంగ్రెస్ సర్కార్‌కు పట్టభద్రులు గుణపాఠం చెప్పాలి

▶▶బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలి

▶▶మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, నేటిధాత్రి: వరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలకు పట్టభద్రులు తమ ఓటుతో సమాధానం చెప్పాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు.శనివారం పరకాల మండలం నాగారం గ్రామం,పరకాల పట్టణంలో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై పార్టీ ఇంచార్జి సాంబారి సమ్మారావుతో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామాలు,వార్డుల వారీగా ఓటరు నమోదు పురోగతిని సమీక్షించారు.చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. సాగునీరు అందించడంలో నిర్లక్ష్యం కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని, కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ అభివృద్ధి చెందిందని, ప్రస్తుత పాలనలో రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మద్దతుగా పట్టభద్రులు నిలవాలని కోరారు.సాంబారి సమ్మారావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలని,గతంలో ఓటు హక్కు కలిగిన వారు సైతం తాజా నిబంధనల ప్రకారం తిరిగి నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.ఈ సమావేశాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లిలో ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి
ఉక్కు మహిళకు కాంగ్రెస్ శ్రేణుల నివాళి

▶▶బస్టాండ్ ఆవరణంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ - రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యమని పిలుపు....

మొగుళ్లపల్లి, నేటిధాత్రి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో శనివారం మాజీ ప్రధాని, దివంగత నేత, భారతరత్న శ్రీమతి ఇందిరా గాంధీ 42వ వర్ధంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన బస్టాండ్ ఆవరణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ అధ్యక్షత వహించారు.తొలుత స్వర్గీయ ఇందిరా గాంధీ చిత్రపటానికి మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా మహమ్మద్ రఫీ మాట్లాడుతూ..“భారతదేశ చరిత్రలో ఇందిరా గాంధీ ఒక సువర్ణ అధ్యాయం. 120 సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీలో ఆమె అందించిన సేవలు చిరస్మరణీయం. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచారు.దేశంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మరియు ఓసీలలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి ఇందిరమ్మ. బ్యాంకుల జాతీయాకరణ, గరీబీ హఠావో, 20 సూత్రాల పథకం వంటి ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలతో పేదల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు.దేశ సమగ్రత, ఐక్యత కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా త్యాగం చేసిన ఉక్కు మహిళ ఆమె. భారతదేశానికి మాజీ ప్రధానమంత్రిగా పనిచేసి దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గొప్ప నాయకురాలు.అలాంటి మహనీయుల జయంతి, వర్ధంతులను ప్రతి ఏటా గుర్తుంచుకుని వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం మనందరి బాధ్యత. రానున్న రోజుల్లో ఈ దేశానికి రాహుల్ గాంధీని భావి ప్రధానమంత్రిగా కుర్చీలో కూర్చోబెట్టే బాధ్యత మన కాంగ్రెస్ కార్యకర్తలందరిపై ఉంది. ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి” అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, ముఖ్య కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పరకాలలో సర్దార్ పటేల్ విగ్రహం ఏర్పాటు చేయాలి

▶▶151వ జయంతి సందర్భంగా బీజేపీ నాయకుల నివాళులు

పరకాల, నేటిధాత్రి: ఉక్కుమనిషి,భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి సందర్భంగా బీజేపీ పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు డా.సిరంగి సంతోష్ కుమార్ మాట్లాడుతూ దేశ సమగ్రత,జాతీయ సమైక్యత కోసం పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.చారిత్రక ప్రాధాన్యత కలిగిన పరకాల పట్టణంలోని ప్రధాన కూడలిలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గాజుల నిరంజన్ డిమాండ్ చేశారు.అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించి చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కుక్కల విజయ్ కుమార్,ఆకుల లావణ్య శ్రీధర్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.పి.జంతిలాల్,పీఏసీఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి,మిడిదొడ్డి నరేష్,సంఘ పురుషోత్తం,పైండ్ల రంజిత్,మార్త బిక్షపతి,కానుగుల గోపీనాథ్,మెంతుల సురేష్,సారంగ నరేష్,కక్కు రాజు,కులనుపాక రేవంత్,సిద్ధు,రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీకి కాంగ్రెస్ నాయకుల ఘన నివాళులు

▶▶పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు

పరకాల, నేటిధాత్రి: మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా పరకాల పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సమైక్యత,సమగ్రత కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని,భారత రాజకీయ చరిత్రలో ఆమెకు ప్రత్యేక స్థానం ఉందని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఒంటేరు శ్రావణ్ కుమార్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు,సమన్వయ కమిటీ సభ్యులు,మాజీ కౌన్సిలర్లు,వార్డు అధ్యక్షులు,మహిళా కాంగ్రెస్ నాయకులు,బీఎల్ఏలు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా క్యాతనపల్లి మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం.

▶▶మున్సిపల్ చైర్ పర్సన్ గొడిసెల సంధ్యారాణి...

రామకృష్ణాపూర్, నేటిధాత్రి: క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సాధారణ సమావేశం 34 అంశాల ఎజెండాతో కొనసాగింది.

ఈ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య హాజరయ్యారు. మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించవద్దని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయడంతో అదనపు కలెక్టర్‌ను సమావేశానికి నియమించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ గొడిసెల సంధ్యారాణి తెలిపారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. నిధుల దుర్వినియోగం జరిగిందని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఆరోపించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా బీఆర్ఎస్, సీపీఐ కౌన్సిలర్లకు చెందిన వార్డుల్లో అభివృద్ధి పనులు జరగడం లేదని, ఈ నేపథ్యంలో ప్రతి వార్డుకు రూ.5 లక్షల చొప్పున నిధులు మంజూరు చేయాలని సమావేశంలో ప్రతిపాదించినట్లు తెలిపారు. ఈ ప్రతిపాదనకు సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారని పేర్కొన్నారు.

▶▶చైర్‌పర్సన్ వైఖరిపై కాంగ్రెస్ కౌన్సిలర్ల నిరసన....

మరోవైపు, సమావేశంలో చైర్‌పర్సన్ గొడిసెల సంధ్యారాణి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను అవహేళన చేశారంటూ కాంగ్రెస్ కౌన్సిలర్లు మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు.కౌన్సిల్ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను మాట్లాడనివ్వడం లేదని, ఎవరూ తన ముందు మాట్లాడకూడదని చైర్‌పర్సన్ అంటున్నారని కౌన్సిలర్లు పల్లె శ్రీదేవి, దాముఖ శిరీష, గోపతి భాగ్య, పుల్లూరి తిరుమల ఆరోపించారు. ఇటీవల చేపట్టిన వివిధ కార్యక్రమాల్లో నిధుల దుర్వినియోగం జరిగిందని, దీనిపై ప్రశ్నించినందుకే తమ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని వారు విమర్శించారు.చైర్‌పర్సన్ తన వైఖరిని మార్చుకోవాలని, కౌన్సిల్ సమావేశాల్లో అన్ని పార్టీల కౌన్సిలర్లకు మాట్లాడే అవకాశం కల్పించాలని కాంగ్రెస్ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు.

భూపాలపల్లిలో ఎన్ హెచ్ ఎం జేఏసీ ఉద్యోగుల ర్యాలీ

భూపాలపల్లి, నేటిధాత్రి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో 19వ రోజు చేరిన ఎన్ హెచ్ ఎం జేఏసీ సమ్మెలో భాగంగా ఉద్యోగులు భారీ ర్యాలీ నిర్వహించారు. భూపాలపల్లిలోని హనుమాన్ దేవాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగి జయశంకర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం అక్కడి నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ హెచ్ ఎం జేఏసీ ఉద్యోగుల ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించి, తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి, తమకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని ఎన్ హెచ్ ఎం జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం జేఏసీ జిల్లా అధ్యక్షులు బడితల రమేష్, ప్రధాన కార్యదర్శి మధు, ఉపాధ్యక్షులు డాక్టర్ రఘురాం అడ్వైజర్స్ శ్రీనివాస్, ప్రభాకర్, డిస్టిక్ కోఆర్డినేటర్ ప్రవీణ్, డాక్టర్ జగదీష్, మీడియా ఇంచార్జ్ రాజు, డాక్టర్ విజయ్ డాక్టర్ బాలకృష్ణ, కృష్ణవేణి, పార్వతి ఏఎన్ఎంఎస్ స్టాఫ్ నర్స్ ఫార్మసీ ఆఫీసర్స్ పాల్గొన్నారు..

ప్రభుత్వ అధికారులు లంచం అడుగుతే ఏసిబి టోల్ ఫ్రీ నే 10 64 కు ఫిర్యాదు చేయాలి

ఏ సి బి ఇన్ స్పెక్టర్ జిలానీ...

వనపర్తి, నేటిధాత్రి: ప్రభుత్వ అధికారులు పనుల నిమిత్తం లంచం అడుగుతే ప్రజలు ఏ సి బి టోల్ ఫ్రీ నే 10 64 ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ కోరారు అధికారులు లంచం తీసుకో కు శీడ సేవలు అందించాలని సూచించారు విజిలెన్స్ అవేర్నెస్ వీక్--2026 ఉద్యోగుల సమావేశం నిర్వహించారు ఈసమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, అవినీతి నిరోధక శాఖ ఏసీబీ ఇన్స్పెక్టర్ ఎస్.కె. జిలానీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశమని, ప్రతి ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని సూచించారు అవినీతికి దూరంగా ఉంటూ ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలని అన్నారు. అవినీతికి అలవాటు పడితే అది వ్యసనంగా మారి నిజాయితీగా పనిచేసే ఉద్యోగుల ప్రతిష్ఠను సైతం దెబ్బతీస్తుందని పేర్కొన్నారు . ఏసీబీ ఇన్స్పెక్టర్ ఎస్.కె. జిలానీ మాట్లాడుతూ సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం అక్టోబర్ 26 నుంచి నవంబర్ 1వ తేదీ వరకు విజిలెన్స్ అవేర్నెస్ వీక్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏసీబీ డైరెక్టర్ జనరల్ చారు సిన్హా ఐపీఎస్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు నైతిక విలువలు పాటిస్తూ, అధికార దుర్వినియోగానికి పాల్పడకుండా విధులు నిర్వర్తించాలని సూచించారు. లంచం తీసుకోవడం, ఇవ్వడం రెండూ నేరాలేనని స్పష్టం చేశారు. అవినీతిని అరికట్టేందుకు అవినీతి నిరోధక శాఖ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా లంచం డిమాండ్ చేసినా, అవినీతికి పాల్పడినా లేదా అవినీతికి సంబంధించిన అక్రమాలు జరిగినా ప్రజలు ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ ‌లి1064లికు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని ఇన్స్పెక్టర్ సూచించారు. అవినీతికి సంబంధించిన సమాచారాన్ని ఏసీబీ దృష్టికి తీసుకువచ్చి, అవినీతి రహిత సమాజ నిర్మాణంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ రామిరెడ్డి, జెడ్పి సీఈవో యాదయ్య జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతుల కన్నీళ్లు కనిపించడం లేదా తొర్రూరు, పెద్దవంగరను కరువు మండలాలుగా ప్రకటించాలి!

తొర్రూరు, నేటిధాత్రి: తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా.. వినతిపత్రం అందజేత రైతుల కోసం ఎన్ని కేసులైనా ఎదుర్కొంటాం: బీఆర్ఎస్ నాయకులు తొర్రూరు: తొర్రూరు, పెద్దవంగర మండలాల్లో నెలకొన్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తక్షణమే కరువు మండలాలుగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. సాగునీరు అందక పంటలు ఎండిపోతూ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తొర్రూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట పార్టీ శ్రేణులు, రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రైతులకు సాగునీరు అందించాలని కోరితే కేసులు పెడతారా? ఎన్ని కేసులైనా

పెట్టుకోండి.. రైతుల కోసం పోరాడటానికి, అవసరమైతే ప్రాణత్యాగానికైనా సిద్ధమని స్పష్టం చేశారు. రైతుల పంటలు ఎండిపోతుంటే పాలకులకు కనిపించడం లేదా? రైతుల కష్టాలు పట్టించుకునే బాధ్యత లేదా? అని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను ప్రశ్నించారు. తొర్రూరు, పెద్దవంగర మండలాల్లో నెలకొన్న పరిస్థితులను ప్రభుత్వం వెంటనే పరిశీలించి కరువు మండలాలుగా ప్రకటించాలని, నష్టపోయిన రైతులకు తగిన పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల కన్నీళ్లు తుడవాల్సిన పాలకులు ప్రేక్షకపాత్ర వహించడం సిగ్గుచేటని పేర్కొంటూ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ నాయకుల తీరుపై విమర్శలు గుప్పించారు. రైతుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, తొర్రూరు మాజీ జెడ్పీటీసీ, జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ తూర్పాటి అంజయ్య, బీఆర్ఎస్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి నల్లమాస ప్రమోద్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు తూర్పాటి రవి, పేర్ల జంపా, కర్నె నాగరాజు, గుగులోత్ పద్మ, భూసాని ఉప్పలయ్య, సీనియర్ నాయకులు కాలునాయక్, జైసింగ్, రాయశెట్టి వెంకన్న, మయూరి వెంకన్న, వెంకటేశ్వర్లు, కొండ వెంకన్న, బాలు నాయక్, సురేష్ నాయక్, మాజీ సర్పంచులు శీలం లింగన్న గౌడ్, కడెం యాకయ్య, బానోత్ బీసోంల, నాయకులు బొలగాని శ్రీను, శంకర్, సంపత్, బొలగాని వెంకన్న, బందు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ ధర్నాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి, నేటిధాత్రి: భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండల కేంద్రంలో భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ ప్రధానిగా ఆమె తీసుకున్న నిర్ణయాలు, పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలు దేశ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాయని అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ఇందిరా గాంధీ ఆశయాలను, సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పున్నం రవి సర్పంచులు, మండల అధ్యక్షుడు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది

భారత చరిత్రలో చెరగని అధ్యాయం ఇందిరమ్మ

పీసీసీ సభ్యులు పెండెం రామానంద్

నర్సంపేట, నేటిధాత్రి: భారత చరిత్రలో చెరగని అధ్యాయం ఇందిరమ్మ అని పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. భారత మాజీ ప్రధాని భారత ఉక్కు మహిళ, ఇందిరా గాంధీ 42వ వర్ధంతి జయంతి వేడుకలు నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పంబి వంశీకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. పెండెం రామానంద్ మాట్లాడుతూ దేశ సమగ్రత, ఐక్యత కోసం తమ జీవితాన్ని ధారపోసిన మహోన్నత నాయకురాలు ఇందిరమ్మను స్మరించుకోవడం మన బాధ్యత అని అన్నారు. దేశాన్ని అఖండ భారతంగా మార్చిన ఉక్కు మనిషి, దేశ సమైక్యత కోసం తన రక్తాన్ని సైతం ధారపోసిన ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ అని కొనియాడారు. గరీబీ హటావో నినాదంతో పేదరిక నిర్మూలనకు ఇందిరమ్మ చేసిన కృషి, బ్యాంకుల జాతీయీకరణ, భూసంస్కరణలు లాంటి విప్లవాత్మక నిర్ణయాలు దేశ సామాజిక, ఆర్థిక పునాదులను పటిష్ఠం చేశాయని గుర్తు చేశారు. దేశ రక్షణ కోసం అసువులు బాసిన ఇందిరమ్మ త్యాగం యావత్ దేశానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ముత్తినేని వెంకన్న, మాదాసి రవి, ములుకల వినోద సాంబయ్య, కాంపెల్లి వీణ విజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఎర్ర యాకూబ్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్, మాజీ ప్రజా ప్రతినిధులు కాట ప్రభాకర్, పేరం బాబురావు, రామగొని సుధాకర్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, 9వ వార్డు అధ్యక్షుడు మేరుగు కిరణ్ యాదవ్, 25వ వార్డు అధ్యక్షుడు మహాదేవుని రాజ్ వీర్, 25వ వార్డు యూత్ అధ్యక్షుడు కాట అఖిల్, వేముల నవీన్ గౌడ్, గుడికందుల సదానందం, కీసరి రాజీవ్, ముదరబోయిన రాజు, పొలబోయిన ప్రణయ్, నల్గొండ వంశీ, కొలువుల స్వామి, దేశి సాయి పటేల్, కొలువుల పవన్, చీకటి శివమణి, అందే రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ చిత్ర పటానికి ఘన నివాళి.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్.

చిట్యాల, నేటిధాత్రి: భారత మాజీ ప్రధాని, ఉక్కు మహిళ దివంగత ఇందిరాగాంధీ 42 వర్ధంతి సందర్భంగా చిట్యాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్ మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశ సమగ్రత, అభివృద్ధి కోసం చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. పేదల సంక్షేమం కోసం బ్యాంకుల జాతీయీకరణ, హరిత విప్లవం, బంగ్లాదేశ్ విమోచనం వంటి సాహసోపేత నిర్ణయాలతో దేశాన్ని ప్రపంచ పటంలో నిలబెట్టారని కొనియాడారు. ఆమె ఆశయాలను కొనసాగించడమే మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. ఇందిరాగాంధీ చూపిన ధైర్యం, నాయకత్వ లక్షణాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ఆమె బాటలోనే పయనిస్తుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, జిల్లా నాయకులు చిలుకల రాయకొమురు బుర్ర శ్రీనివాస్ గౌడ్ బుర్ర లక్ష్మణ్ గౌడ్ మాజీ ఎంపీటీసీ గుర్రపు సునీత తిరుపతి కట్కూరి పద్మ నరేందర్ ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు ముద్దన నాగరాజు వార్డు సభ్యులు శనిగరపు మొగిలి తీగల నాగరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంపెల్లి కిషన్ కొర్రి మైసయ్య పింగళి సతీష్ రెడ్డి చిలుముల రాజమొగిలి బుర్ర మల్లేష్ గుర్రపు యూత్ కాంగ్రెస్ నాయకులు మోత్కూరి సాయి కృష్ణ సర్వ శరత్ కుమార్ పన్నాల శశి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పరిస్థితి ఇలా..!

కార్యాలయాలకు వెళ్ళేది ఎలా..!?

కరీంనగర్ ఆర్డీవో, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాలకు వెళ్ళేందుకు ప్రజలకు ఇబ్బందులు...

నిత్యం ప్రజలు రాకపోకలు సాగించే దారి అధ్వాన్నంగా మారిన వైనం...

రోడ్డును బాగుచేసి రాకపోకలు సజావుగా సాగేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజల వేడుకోలు...

కరీంనగర్, నేటిధాత్రి: నూతన కరీంనగర్ కలెక్టరేట్ ప్రాంగణం ప్రక్కనే ఉన్న ఆర్డీవో కార్యాలయం, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాలకు వెళ్ళే దారి అస్తవ్యస్తంగా మారింది. గత కొన్ని రోజులుగా ఈ దారి అధ్వాన్నంగా మారి ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న విషయాన్ని నిత్యం ఈ దారి వెంటే ప్రయాణించే అధికారులు గమనించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. నిత్యం వందల సంఖ్యలో ప్రజలు అటు ఆర్డీవో కార్యాలయానికి, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాలకు తమ పనుల నిమిత్తం వెళ్తుంటారు. ఈ దారి అధ్వాన్నంగా మారడంతో ఒక టూ వీలర్ ఎదురుగా వస్తే మరో టూ వీలర్ ఆగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రధాన కార్యాలయాలైన ఆర్డీవో కార్యాలయం, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాలకు వెళ్లే దారి ఇంత అధ్వాన్నంగా తయారైనప్పటికీ జిల్లా స్థాయి అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా జిల్లా అధికారులు ఈ దారిని బాగు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

రామకృష్ణాపూర్, నేటిధాత్రి: ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆర్కేపీ సీహెచ్‌పీతో పాటు ఏఐటీయూసీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ, సీపీఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఇపకాయల లింగయ్య, పట్టణ అధ్యక్షుడు కాదండి సాంబయ్య, ఫిట్ కార్యదర్శి హరి రామకృష్ణ తదితరులు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు కార్మికుల హక్కుల పరిరక్షణ, న్యాయమైన వేతనాలు, ఉద్యోగ భద్రత కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్మికులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం

కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి...

శాయంపేట, నేటిధాత్రి: భారతదేశ రాజకీయ చరిత్రలో తనదైన ముద్ర వేసిన ధైర్యవంతమైన నాయకురాలు ఇందిరా గాంధీకాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ధూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు ఇంది రా గాంధీ గారి 42వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ మం డల పార్టీ కార్యాలయంలో మండల నాయకులతో కలిసి ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఐక్యత అభివృద్ధి కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు దేశంలో తొలి మహిళా ప్రధానమంత్రి గా ఎన్నుకోబడి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్న ఘనత ఆమెకే దక్కుతుంది బ్యాంకులను జాతీయకరణ చేసి పేద వర్గాలకుఅందుబా టులోకి తీసుకొచ్చిందన్నారు ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల న్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకు లు చిందం రవి కుసుమ శరత్ రఫీ డిటి రెడ్డి మారేపల్లి కట్టయ్య శంకరాచారి మారేపల్లి రాజు పత్తి శీను కొమ్ముల విష్ణు అరికెళ్ల సుధాకర్ యుగం ధర్ కళ్యాణ్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

ఓటు హక్కును కాపాడుకోవడమే ప్రజాస్వామ్య పరిరక్షణ

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్

రామకృష్ణాపూర్, నేటిధాత్రి: ఓటు హక్కును కాపాడుకోవడం ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను పరిరక్షించడమేనని కాంగ్రెస్ పార్టీ రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ అన్నారు. సర్ ప్రక్రియలో లోపాలపై సమగ్ర విచారణ జరిపి, కేంద్ర ఎన్నికల సంఘం జవాబుదారీతనం వహించాలని డిమాండ్ చేశారు. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆదేశాల మేరకు చెన్నూరు నియోజకవర్గానికి చెందిన 30 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి నవంబర్ 1న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో రాహుల్ గాంధీ నేతృత్వంలో నిర్వహించే 'ఓట్ బచావో--దేశ్ బచావో' కార్యక్రమంలో పాల్గొనేందుకు బయలుదేరారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా చర్యలు తీసుకోవాలని, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించి నిష్పక్షపాత విచారణ జరిపించాలని శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ తివారి ప్రసాద్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పైడిమల్ల నర్సింగ్, సేవాదళ్ అధ్యక్షుడు హఫీజ్, మందమర్రి మున్సిపల్ అధ్యక్షుడు మంద తిరుమల్ రెడ్డి, కౌన్సిలర్లు గుర్రం శ్రీనివాస్, భీమ మల్లేష్, కూతురు ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి లక్ష్మణ్, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నాగుల రాజ్ కుమార్, పట్టణ కార్యదర్శి భైర మల్లేష్, యువజన నాయకులు ఎండి ఇసాక్, జావెద్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల పరిరక్షణకు ఐక్య పోరాటాలే మార్గం

రాజ్యాంగాన్ని కాపాడుకుందాం.. దేశాన్ని రక్షించుకుందాం

ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్

భూపాలపల్లి, నేటిధాత్రి: కార్మికుల హక్కుల సాధనకు ఐక్య పోరాటాలే ప్రధాన బలమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్ అన్నారు. ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేటీకే 5వ గనిలో ఫిట్ సెక్రటరీ వి. రాజేందర్ అధ్యక్షతన నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. 1920 అక్టోబర్ 31న ముంబైలో లాలా లజపతిరాయ్ తొలి అధ్యక్షుడిగా ఏఐటీయూసీ ఆవిర్భవించిందని, నాటి నుంచి కార్మికుల హక్కులు, వేతనాలు, ఉద్యోగ భద్రత, మెరుగైన పని పరిస్థితుల కోసం నిరంతరం పోరాడుతోందన్నారు. సింగరేణి కార్మికులకు న్యాయమైన వేతనాలు, బోనస్, మెరుగైన వైద్య సదుపాయాలు, రక్షణ పరికరాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. సింగరేణికి రావాల్సిన సుమారు రూ.59 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని, సంస్థ వాస్తవ లాభాల్లో కార్మికులకు న్యాయమైన వాటా కల్పించాలని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి సంఘటితంగా పోరాడాలని, యూనియన్ల మధ్య భేదాభిప్రాయాలు ఉన్నా కార్మికుల ప్రయోజనాల విషయంలో ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్మికులతో కలిసి ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి ఆసిఫ్ పాషా, ఆర్గనైజింగ్ కార్యదర్శులు జి. తిరుపతి, మల్లికార్జున్, డి. తిరుపతి, నల్ల సత్తి, జొన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అవకాశం ఇవ్వాలి

పేదోళ్ల డాక్టర్ ను ప్రభుత్వం గుర్తించాలి!

రామకృష్ణకు 30 మందికి పైగా ఎమ్మెల్యే ఎమ్మెల్సీల మద్దతు!

60కి పైగా ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం!

రామకృష్ణకు అవకాశం ఇస్తే సమాజానికి మేలు!

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, స్వేరో నాయకుడు, కేయూ నేత ఏకు అనిల్!

చిట్యాల, నేటిధాత్రి: గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు అవకాశం కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు, స్వేరోస్ నాయకుడు, కేయూ విద్యార్థి జేఏసీ నాయకులు ఏకు అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం భూపాలపల్లి జిల్లా చిట్యాలలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఎన్ఎస్‌యూఐ విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ, దళిత, ఆదివాసీ, బహుజన వర్గాల సంక్షేమం కోసం పోరాడుతున్నారని అన్నారు. రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గా, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా, తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఫిజియోథెరపిస్ట్స్ రాష్ట్ర అధ్యక్షులుగా పేదలకు వైద్య, సామాజిక సేవలు అందిస్తూ "పేదోళ్ల డాక్టర్" గా గుర్తింపు పొందారని తెలిపారు. పార్టీ కోసం పలు రాష్ట్రాల ఎన్నికల్లో ఇన్‌చార్జ్‌గా పనిచేశారని, ఆయనకు మద్దతుగా 30 మంది మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు సిఫారసు లేఖలు ఇచ్చారని, వరంగల్ ప్రెస్ క్లబ్ లో 60కి పైగా ప్రజా సంఘాలు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి మద్దతు తెలిపాయని పేర్కొన్నారు. డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు ఎమ్మెల్సీ అవకాశం ఇస్తే పెద్దల సభలో పేదలు, బహుజనుల గొంతుకను బలంగా వినిపించే అవకాశం ఉంటుందని, కాబట్టి సీఎం రేవంత్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ అగ్రనాయకత్వం చొరవ తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

బాలాజీ విద్యాసంస్థల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

- సమాజ హితం కోసం నూతన ఆవిష్కరణలు చేయాలి:
- జగిత్యాల జేఎన్టీయూ ప్రొఫెసర్డాక్టర్ బి. సతీష్ కుమార్
- జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ప్రొఫెసర్ బి. సతీష్ కుమార్
- విద్యార్థులకు పట్టాలు, స్వర్ణ పతకాల ప్రదానం

నర్సంపేట, నేటిధాత్రి: నర్సంపేట మండలంలోని లక్నేపల్లిలోని బాలాజీ విద్యాసంస్థల (స్వయం ప్రతిపత్తి) ఆవరణలో శనివారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి

జగిత్యాల జేఎన్టీయూ సీఎస్ఈ విభాగం సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ బి. సతీష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ... తరగతి గదుల్లో నేర్చుకున్న జ్ఞానాన్ని సమాజ మేలు కోసం ఉపయోగించాలని, కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. చదువు చెప్పిన గురువులను, విద్యాబుద్ధులు నేర్పిన కళాశాలను విస్మరించకుండా భావి తరాలకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ ఏ. రాజేంద్రప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ బాలాజీ విద్యా సంస్థలు ప్రారంభమై 25 వసంతాలు పూర్తి చేసుకున్న వేళ, గడిచిన పాతికేళ్లలో సాధించిన ప్రగతి, విద్యార్థుల విజయాలు రాబోయే తరాలకు దిశానిర్దేశం చేస్తాయని పేర్కొన్నారు. సెక్రెటరీ డాక్టర్ జి. రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సాంకేతిక విద్యనందిస్తూ ఇప్పటివరకు 10 వేల మందిని ఉన్నత స్థానాల్లో నిలిపిన ఘనత కళాశాలకే దక్కుతుందన్నారు. కోశాధికారి డాక్టర్ ఏ. వనజ మాట్లాడుతూ... క్రమశిక్షణ, అంకితభావమే విజయానికి సోపానాలని హితవు పలికారు. ప్రిన్సిపల్ డాక్టర్ వి.ఎస్. హరిహరన్ మాట్లాడుతూ నిరంతరం కొత్త నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.

టాపర్లకు స్వర్ణ, రజత పతకాలు:

ఈ సందర్భంగా 2025-26 విద్యాసంవత్సరానికి గాను ఇంజనీరింగ్, ఫార్మసీ, నర్సింగ్ విభాగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బంగారు, వెండి పతకాలతో పాటు పట్టాలను అందజేశారు. ఈ వేడుకల్లో ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. శ్యాంసుందర్, ఎంబీఏ ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్. సంపత్, నర్సింగ్ ప్రిన్సిపల్ ఎం. భానురేఖ, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ వి. నారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎస్. సురేష్, కన్వీనర్ జంపాల చైతన్య, వివిధ విభాగాల అధిపతులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో బిట్స్ కళాశాలలో పండుగ వాతావరణం నెలకొన్నది.

నూతన ఆర్డీఓ కార్యాలయం ఏర్పాటు చెయ్యాలి

జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి, నేటిధాత్రి: శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా కేంద్రంలోని భూపాలపల్లి ఆర్డీఓ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, కార్యాలయంలోని వివిధ విభాగాల పనితీరును, రెవెన్యూ సంబంధిత అంశాల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా నూతన ఆర్డీవో కార్యాలయ నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ, జీవో 76, జీవో 59 కింద అందిన దరఖాస్తులు, వాటి విచారణ పురోగతి, హైకోర్టు కేసులు, పట్టభద్రుల ఓటరు నమోదు, ఆర్ అండ్ ఆర్, గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణానికి అవసరమైన భూసేకరణ తదితర అంశాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఆర్డీవో కార్యాలయ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని గుర్తించి, భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు సంబంధిత ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. జీవో 59 కింద అందిన దరఖాస్తుల విచారణను వేగవంతం చేసేందుకు మండలాల వారీగా వచ్చిన దరఖాస్తులను ప్రాతిపదికగా తీసుకుని, క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. నిర్దేశిత చెక్‌లిస్ట్ ప్రకారం పారదర్శకంగా విచారణ చేపట్టి, అర్హతలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎలాంటి జాప్యానికి తావులేకుండా నిర్ణీత గడువులో ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులకు సంబంధించి సకాలంలో కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాలని, న్యాయపరమైన అంశాల్లో నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రజలకు సంబంధించిన రెవెన్యూ సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి పారదర్శకమైన సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ హరికృష్ణ, తహసీల్దార్ లక్ష్మీ రాజయ్య, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఐక్యతకు ప్రతీక జాతీయ ఐక్యతా దినోత్సవం

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, నేటిధాత్రి: దేశ ప్రజలందరి ఏకత్వానికి ప్రతిరూపమే జాతీయ ఐక్యతా దినోత్సవమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య,(రెవెన్యూ) వి. రాములు,జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్‌తో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బందితో జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ సమగ్రత,ఐక్యత,సమైక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. జాతీయ ఐక్యతా స్ఫూర్తిని పెంపొందిస్తూ దేశ సమగ్రతను పరిరక్షించేందుకు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైబర్ క్రైమ్‌పై అవగాహన

- అనధికార లింకులు తెరవొద్దు..
- పరకాల ఎస్ఐ పవన్

పరకాల, నేటిధాత్రి: ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరకాలలో ఎన్ఎస్ఎస్ విభాగం,పరకాల పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పరకాల ఎస్ఐ పి.పవన్ మాట్లాడుతూ సైబర్ నేరాలు జరిగే విధానం,ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. వాట్సాప్,ఈమెయిల్స్ ద్వారా వచ్చే అనధికార లింకులు,ఫైళ్లను తెరవకూడదని,ఓటీపీలను ఇతరులకు చెప్పి సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోవద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.సంతోష్ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్.మల్లయ్య,ఎన్ఎస్ఎస్ అధిపతి డాక్టర్ ఏ.శ్రీనివాస్ రెడ్డి,ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ రామకృష్ణ,అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

బాలాజీ పాఠశాలలో ఘనంగా సర్దార్ పటేల్ జయంతి

నర్సంపేట, నేటిధాత్రి: స్థానిక బాలాజీ విద్యాసంస్థల్లో భాగమైన బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం రాష్ట్రీయ ఏకతా దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ. రాజేంద్రప్రసాద్ రెడ్డి, ట్రెజరర్ ఏ. వనజ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... స్వతంత్ర భారత తొలి ఉప ప్రధానమంత్రి, 'భారత ఉక్కుమనిషి' సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు అజరామరమని కొనియాడారు. 500కు పైగా సంస్థానాలను భారత్‌లో విలీనం చేసి, అఖండ భారతదేశాన్ని ఆవిష్కరించిన మహనీయుడు పటేల్ అని గుర్తుచేశారు. ఆయన చూపిన ఐక్యతా మార్గం నేటి యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి గౌడ్ ,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

స్వర్గీయ ఇందిరా గాంధీ కి ఘన నివాళి

మెట్‌పల్లి, నేటిధాత్రి: మెట్ పల్లి పట్టణం లో టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసములో స్వర్గీయ ఇందిరాగాంధీ 42 వ వర్ధంతి సందర్భంగా శనివారం ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఖుతుబోదీన్ పాషా మాట్లాడుతూ భారతదేశ మాజీ ప్రధానమంత్రి దివంగత ఇందిరా గాంధీ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయలి అన్నారు ఇందిరాగాంధీ ఐరన్ లేడీ ఆఫ్ ఇండియా మన దేశానికి అపారమైన సేవ చేసిన మాజీ ప్రధాని ,ల దేశాల అధ్యక్షురాలు భారత రత్న ఇందిరా గాంధీ వర్ధంతి ఈమె పుట్టుకే అప్పటికి దేశంలోనే అత్యంత సంపన్నుడైన మోతీలాల్ నెహ్రూ కుటుంబంలో గోల్డెన్ స్పూన్ తో పుట్టిన సంపన్నురాలు అయినా పేదల కష్టాలను ఈమె అర్థం చేసుకున్నంత గా భారత చరిత్రలో మరెవ్వరూ అర్థం చేసుకోలేదు పేదవాడినీ అని చెప్పుకునే వ్యక్తి ఆ పేదలకు చుక్కలు చూపే పరిపాలన ఇస్తుంటే పుట్టుకే కోటీశ్వరులుగా పుట్టిన ఈమె ఈ దేశపు పేదరికాన్ని చాలా తగ్గించ గలిగారు బ్యాంకుల జాతీయం,20 సూత్రాల పంచవర్ష ప్రణాళికలు తో పాటు ఆ రోజుల్లో సంపద భూమి మొత్తం కొందరి దగ్గరే ఉండి మెజారిటీ ప్రజలు బానిసలా బ్రతుకుతూ ఉంటే ఒక్క సంతకం తో భూ సంస్కరణలు అమలు జరిపి భూ పరిమితి విధించి మిగిలిన భూమి ను ఆయా గ్రామాల్లోనే దళితులకు,వెనకబడిన వర్గాలకు పంచి పెట్టిన కరుణామయి ఇందిరమ్మ దేశ వ్యాప్తంగా ఇవాళ దళితులు బీసీలు అనుభవిస్తున్న భూమి మొత్తం ఈమె ఇచ్చిందే కొన్ని కోట్ల కుటుంబాలు ఇవాళ ఆత్మగౌరవంతో సొంతంగా సంపాదించుకుని తింటున్నారు అంటే అది ఇందిరమ్మ చలువనే అని అన్నారు ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లూరి సాగర్,పట్టణ ఎన్ ఎస్ యు ఐ వైస్ ప్రెసిడెంట్ సమీర్ సర్కార్,యండి అన్వర్, నాయకులు రిజ్వాన్,రియాన్, ముదసీర్,ముస్తఫా,సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

రషియా బేగంకు తెలంగాణ రక్షణ సేన రంగారెడ్డి జిల్లా ముస్లిం మైనారిటీ వింగ్ అధ్యక్షురాలిగా నియామకం

రాజేంద్రనగర్, నేటిధాత్రి: తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) రంగారెడ్డి జిల్లా ముస్లిం మైనారిటీ వింగ్ అధ్యక్షురాలిగా రషియా బేగం నియమితులయ్యారు. పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆమెపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా రషియా బేగం మాట్లాడుతూ.. తనపై విశ్వాసం ఉంచి జిల్లా స్థాయి బాధ్యతలు అప్పగించిన కవిత అక్కకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి కేవలం హోదా మాత్రమే కాదని, ప్రజలకు సేవ చేసే గొప్ప బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. విద్యారంగంలో పనిచేస్తున్న తనకు విద్య ద్వారా సమాజంలో మార్పు తీసుకురావాలనే లక్ష్యం ఉందన్నారు. ముఖ్యంగా ముస్లిం మైనారిటీలు, వెనుకబడిన వర్గాలు, మహిళలు, యువతకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. మైనారిటీ కుటుంబాల అభ్యున్నతి, మహిళా సాధికారత, విద్యార్థుల భవిష్యత్తు, యువతకు మెరుగైన అవకాశాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తానన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తూ ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాసేవకురాలిగా పనిచేస్తానని రషియా బేగం వెల్లడించారు. పార్టీ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉంటూ అందరి సహకారంతో ఐక్యత, అభివృద్ధి, ప్రజాసేవ లక్ష్యంగా ముందుకు సాగుతానని ఆమె పేర్కొన్నారు.

పేదలకు నాణ్యమైన వైద్యం అందించండి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పటాన్చెరులో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి ఏర్పాటు కావడం సంతోషకరం
- ప్రాచీన్ గ్లోబల్ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పాటన్‌చేరు, నేటిధాత్రి: పటాన్చెరు ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరమని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు సైతం నాణ్యమైన వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో మరిన్ని ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. శనివారం పటాన్చెరులో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాచీన్ గ్లోబల్ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హాజరై.. ఆసుపత్రిని ప్రారంభించి, అందుబాటులోకి తీసుకువచ్చిన ఆధునిక వైద్య సదుపాయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటాన్చెరు పారిశ్రామికంగా, జనాభా పరంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రజల ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా కార్పొరేట్

స్థాయి ఆసుపత్రులు ఏర్పాటు కావడం శుభపరిణామమన్నారు. వైద్య సేవలు కేవలం ఆర్థిక స్థోమత కలిగిన వారికే పరిమితం కాకుండా పేదలకు కూడా అందుబాటులో ఉండాలని సూచించారు. ఆసుపత్రి యాజమాన్యం నాణ్యమైన వైద్య సేవలతో పాటు పేదలకు అందుబాటు ధరల్లో వైద్యం అందించే దిశగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి చైర్మన్ వెంకట్ ఆలపాటి, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అమీన్పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, పృథ్వీరాజ్, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

రెండేళ్లుగా ఎదురు చూపులే.. పనిముట్ల కిట్లు, బ్యాంకు రుణాలు మంజూరు చేయాలి

- పీఎం విశ్వకర్మ పథకం లబ్ధిదారులకు న్యాయం చేయాలి ...
- బీజోన్ రజక సంఘం అధ్యక్షుడు నడిగోట తిరుపతి

రామకృష్ణాపూర్, నేటిధాత్రి: ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద శిక్షణ పూర్తి చేసుకుని రెండేళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు లబ్ధిదారులకు పనిముట్ల కిట్లు, బ్యాంకు రుణాలు అందకపోవడంపై రామకృష్ణాపూర్ బీజోన్ రజక సంఘం అధ్యక్షుడు నడిగోట తిరుపతి ఆవేదన వ్యక్తం చేశారు. రామకృష్ణాపూర్‌లోని రజక సంఘం కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పీఎం విశ్వకర్మ పథకం కింద శిక్షణ పొందిన అర్హులైన లబ్ధిదారులకు ఇప్పటికీ ప్రభుత్వ సహాయం అందకపోవడం విచారకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ స్పందించి అర్హులైన లబ్ధిదారులకు వెంటనే పనిముట్ల కిట్లు పంపిణీ చేయడంతో పాటు బ్యాంకుల ద్వారా ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రెండేళ్లుగా ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రజక సంగం అధ్యక్షులు నడిగోట తిరుపతి, ఉపాధ్యక్షులు నడిగోట శంకర్, ఆఫీస్ ఇంచార్జ్ గమలపాటి రాంబాబు కోశాధికారి కంచర్ల శ్రీనివాస్, పథకం లబ్ధిదారులు పాల్గొన్నారు.

క్రిటికల్ కేర్ ఆసుపత్రి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, నేటిధాత్రి: ప్రజల సంక్షేమం,అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ పలు చర్యలు చేపడుతోందని, ఈ క్రమంలో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో నిర్మాణంలో ఉన్న క్రిటికల్ కేర్ ఆసుపత్రి పనులను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి,నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో రూ. 129.25 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రిని,రూ. 23.75 కోట్లతో క్రిటికల్ కేర్ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆసుపత్రి నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గణిత ఒలంపియాడ్ లో జయ ఐఐటి పాఠశాల విద్యార్థుల ప్రతిభ

- రెండో లెవెల్ కు పదిమంది విద్యార్థులు అర్హత
- విద్యార్థులను అభినందించిన యాజమాన్యం

కోదాడ, నేటిధాత్రి: రామానుజన్ గణిత అకాడమీ రామచంద్రాపురం నిర్వహించిన గణిత ఒలింపియాడ్ లో కోదాడలోని జయ ఐఐటి పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన 15 మంది విద్యార్థులు రెండో లెవెల్ కు అర్హత సాధించినట్లు కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. తరగతుల వారీగా ఐదవ తరగతి నుంచి ఇద్దరు, ఆరవ తరగతి నుంచి ఒకరు, ఏడవ తరగతి నుంచి ఇద్దరు, 8వ తరగతి నుంచి ఇద్దరు, 9వ తరగతి నుంచి ఐదుగురు, పదవ తరగతి నుంచి ముగ్గురు విద్యార్థులు ఈ అర్హత సాధించారు. ఈ సందర్భంగా ప్రతిభ చాటిన విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయ బృందాన్ని కరస్పాండెంట్ వేణుగోపాల్, డైరెక్టర్లు జల్లా పద్మ, బింగి జ్యోతి, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు అభినందించారు. అలాగే పాఠశాల పురోగతికి సహకరిస్తున్న తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

అధికార పార్టీ మారితే... అక్రమ నిర్మాణాలు చేసుకోవచ్చా.

- అధికార పార్టీ నాయకుల, అధికారుల అండదండలతో నిర్మాణాలు.
- యదేచ్ఛగా ప్రభుత్వ భూమిని కాజేస్తున్నారని విమర్శలు.

నల్లబెల్లి, నేటిధాత్రి: మండల కేంద్రంలోని ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న డిబిఎం 38 కెనాల్ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని గతంలో అధికార పార్టీ నాయకులు ధర్నాలు దీక్షలు చేసిన సంఘటనను విధితమే అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న మాజీ సర్పంచ్ అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని అధికార పార్టీ నాయకులు ఆందోళన చేపట్టి రెవెన్యూ, ఎస్సారెస్పీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో

అధికారులు కెనాల్ భూమిని ఆక్రమించుకున్న వారికి నోటీసులు జారీ చేశారు. అనంతరం ఎస్సారెస్పీ అధికారులు డిబిఎం 38 కెనాల్ హద్దులను ఏర్పాటు చేసి రాతులు పాతడం జరిగింది. దీనితో బాధిత కుటుంబాలు కోర్టును ఆశ్రయించారు. కాగా కోర్టులో ఎలాంటి అనుమతులు రాకుండానే ప్రతిపక్ష మాజీ సర్పంచ్ అధికార పార్టీలో చేరగానే నిర్మాణాలు చేసుకోవడంతో ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు. అధికార పార్టీలో ఉంటే ఏ భూమి అయినా ఆక్రమించుకోవచ్చా అని ప్రజలు విమర్శిస్తున్నారు. అధికారులు వేసిన హద్దురవతులకు విలువ లేదా.. లేక అధికారంలో ఉంటే ఏమైనా చేసుకోవచ్చా అని అనుమానాలు ప్రజల్లో లేవనెత్తుతున్నాయి. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే మాధవరెడ్డి చొరవ తీసుకొని అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి తక్షణమే డిపిఎం 38 కెనాల్ భూ అక్రమాలకుపాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు. స్పందించని డి ఈ లక్ష్మీ ప్రసన్న. కెనాల్ భూమిని కొందరు అక్రమంగా ఆక్రమిస్తున్న ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో నేటి ధాత్రి ప్రతినిధి చరవాణిలో డి ఈ లక్ష్మి ప్రసన్నకు వివరణ కోసం ఫోన్ చేయగా కనీసం స్పందించకపోవడం హాస్యాస్పదంగా ఉంది.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు.

▶▶ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి.

నల్లబెల్లి, నేటిధాత్రి: నవభారత నిర్మాణ రూపకర్త, ఉక్కుమనిషి, భారతరత్న శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాపరెడ్డి హాజరై సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం రాణా ప్రతాపరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం భారతదేశంలోని సంస్థానాలను ఏకం చేసి అఖండ భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. నిజాం మెడలు వంచి, రజాకార్ల అరాచకాలకు చరమగీతం పాడి, తెలంగాణను భారత యూనియన్‌లో విలీనం చేయడంలో కీలక పాత్ర పోషించిన ధీరుడు అని పేర్కొన్నారు. భారతదేశ తొలి హోంమంత్రిగా, మాజీ ఉపప్రధానిగా దేశ సమగ్రత, ఐక్యత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన పటేల్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు ఆయన దేశానికి చేసిన సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు , మండల ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి ,,గుగ్రపు నరేష్ ,కోశాధికారి మురికి మనోహర్ , మన్ కీ బాత్ కన్వీనర్ ధర్మారం క్రాంతికుమార్ ,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు వల్లే పర్వాతలు ,ఎస్టి మోర్చా మండల అధ్యక్షుడు బానోతు వీరన్న ,ఎస్టి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు అజ్మీరా సుమన్ మండల నాయకులు కక్కెర్ల సమ్మయ్య ,సురేష్ ,కొండ్లె రమేష్ , కడియాల విజయ్ , ఈర్ల రవి ,భూమా నరేష్ ,బొల్ల రాజశేఖర్ ,కొనుకటి సుధాకర్ ,మధుకర్ ,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

▶▶ విద్యార్థులు ఐక్యతా భావంతో దేశ అభివృద్ధికి పాటుపడాలి

▶▶ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సంతోష్ కుమార్

పరకాల, నేటిధాత్రి: సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా పరకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్,చరిత్ర,పొలిటికల్ సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ 562 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి దేశ సమగ్రతకు పునాది వేసిన పటేల్ సేవలు మరువలేనివన్నారు. ఆయన ధైర్యం,దేశభక్తి,సంకల్పం నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపాల్,పొలిటికల్ సైన్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎన్.మల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులు కులమతాలకు అతీతంగా ఐక్యంగా ఉంటూ దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ రామకృష్ణ,ఎన్ఎస్ఎస్ అధిపతి డాక్టర్ ఏ.శ్రీనివాస్ రెడ్డి,చరిత్ర విభాగాధిపతి డాక్టర్ ఆడెపు రమేష్,అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మర్రిగడ్డ పాఠశాలలో విద్యార్థులకు షూలు, బహుమతుల పంపిణీ

చందుర్తి, నేటిధాత్రి: మండలంలోని మర్రిగడ్డ గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందించిన షూలను పంపిణీ చేయడంతో పాటు, క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ దూది మనీషా శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ ఏరెడ్డి ప్రవీణ్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు మహమ్మద్ షకీరా హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. విద్యార్థుల అవసరాలను తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోందని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులకు బెల్టులు, షూలు పంపిణీ చేసిందని, త్వరలోనే అల్పాహారంతో పాటు మరికొన్ని సౌకర్యాలను అందించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవుతూ, చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అనంతరం సెప్టెంబర్ నెలలో పాఠశాల పనిచేసిన అన్ని రోజులూ క్రమం తప్పకుండా హాజరైన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడప రఘుపతిరావు, ఉపాధ్యాయులు బండ శంకర్, నక్క శ్రీలత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై కాంగ్రెస్ నాయకుల పర్యవేక్షణ

▶▶ బూతుల వారీగా పర్యటిస్తూ అర్హులైన పట్టభద్రుల గుర్తింపు

పరకాల, నేటిధాత్రి: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియలో భాగంగా అర్హులైన పట్టభద్రులను గుర్తించి, ఓటరుగా నమోదు చేయించేందుకు కాంగ్రెస్ నాయకులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆదేశాల మేరకు పరకాల పట్టణంలోని వివిధ బూతుల పరిధిలో నమోదు ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు. పట్టణ నాలుగో వార్డు అధ్యక్షుడు బొచ్చు కుమార్ ఆధ్వర్యంలో 51వ బూత్ పరిధిలో నిర్వహించిన పర్యటనలో సమన్వయ కమిటీ సభ్యులు చందుపట్ల రాఘవరెడ్డి,మేరుగు శ్రీశైలం గౌడ్,21వ వార్డు కౌన్సిలర్ సుధమల్ల రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన పట్టభద్రులను గుర్తించి,ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. ప్రతి పట్టభద్రుడు ఓటు హక్కు పొందేలా నాయకులు,బూత్ స్థాయి ఏజెంట్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఓటరు అభ్యర్థి మోరె అశోక్,కాంగ్రెస్ నాయకులు,బూత్ స్థాయి ఏజెంట్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మేకల రవి మృతికి అంబేద్కర్ సంఘం నివాళి

వర్ధన్నపేట, నేటిధాత్రి: వరంగల్ సీపీఐ మాజీ జిల్లా కార్యదర్శి మేకల రవి అకాల మరణం వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటని తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు అన్నారు. శనివారం శివనగర్‌లోని ఆయన స్వగృహం వద్ద పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు జన్ను నరసయ్య, జిల్లా అధ్యక్షుడు తాటికాయల వివేకానంద, ఉపాధ్యక్షుడు జంగిలి భాస్కర్, జిల్లా నాయకుడు జన్ను ప్రభాకర్ పాల్గొన్నారు.

డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వాలి

▶▶ ఓయూ విద్యార్థి నేత ఎంగల తిరుపతి డిమాండ్!

రేగొండ, నేటిధాత్రి: గవర్నర్ కోటాలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు,ఓయూ, కేయూ విద్యార్థి జేఏసీ నేత, భూపాలపల్లి పద్మశాలి సంఘం నాయకుడు ఎంగల తిరుపతి డిమాండ్ చేశారు. శనివారం రేగొండ మండల కేంద్రములో ఆయన మాట్లాడుతూ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నారని,ఎన్ఎస్యూఐ నుండి కాంగ్రెస్ పార్టీలో దశాబ్దాలుగా నిబద్ధతతో పనిచేస్తున్నారని అన్నారు. రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ "పేదోళ్ల డాక్టర్" గా గుర్తింపు పొందారని, మాదిగ హక్కుల దండోరా గౌరవ అధ్యక్షులుగా, ఫిజియోథెరపిస్ట్ రాష్ట్ర అధ్యక్షులుగా, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బహుజన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నారని తెలిపారు. పార్టీ కోసం అనేక రాష్ట్రాల ఎన్నికల్లో ఇన్‌చార్జ్‌గా పనిచేసిన అనుభవం ఆయనకు ఉందని, ఆయనకు మద్దతుగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, 60కి పైగా ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయని గుర్తు చేశారు. పేద, బడుగు, బలహీన వర్గాల నాయకుడైన డాక్టర్ రామకృష్ణకు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ ఇచ్చి, శాసన మండలిలో బహుజనుల గొంతుకను వినిపించే అవకాశం కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అధిష్టానాన్ని ఎంగల తిరుపతి కోరారు.

సూర్యాపేటలో 657 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు.

▶▶ వారం రోజుల్లో నిర్మాణాలు ప్రారంభించాలి.. 100 రోజుల్లో పూర్తి చేయాలి: కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట, నేటిధాత్రి: అర్హులైన ప్రతి పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే లక్ష్యంగా ప్రజాపాలన ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటికే 319 ఇళ్లు మంజూరు చేయగా, రెండో విడతలో మరో 657 ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. శనివారం సూర్యాపేటలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.. పట్టాలు పొందిన లబ్ధిదారులు వారం రోజుల్లో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించి, 100 రోజుల్లో పూర్తి చేసుకోవాలని సూచించారు. 400 నుంచి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలోనే ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోందని తెలిపారు. బేస్‌మెంట్, లింటెల్, రూఫ్ లెవల్ దశల్లో నిర్మాణ పురోగతిని బట్టి విడతల వారీగా నిధులు విడుదల చేస్తామని చెప్పారు. ప్రతి దశలో నిర్మాణ ఫొటోలను అధికారులకు అందజేయాలని సూచించారు. వచ్చే జనవరి 26 నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి గృహప్రవేశాలు చేసుకునేలా లబ్ధిదారులు కృషి చేయాలని కోరారు. ఇందుకు జిల్లా యంత్రాంగం, మున్సిపల్, హౌసింగ్ అధికారులు పూర్తి సహకారం అందిస్తారని తెలిపారు. ఇళ్ల మంజూరు, నిర్మాణాల్లో అక్రమాలు, అవకతవకలను సహించబోమని హెచ్చరించారు.

▶▶ **పేదల సొంతింటి కల నిజం చేస్తాం....** ప్రతి పేద కుటుంబానికి సొంతిల్లు ఉండాలన్నదే ప్రజాపాలన ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్ష్మాద అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీకి 657 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడం సంతోషంగా ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీ, ఇతర ప్రజాప్రతినిధుల సహకారంతో పథకం అమలవుతోందని చెప్పారు. గతంలో మాజీ మంత్రి దివంగత దామోదర్ రెడ్డి హయాంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లలో నివసిస్తున్న వారు ఇప్పటికీ సంతోషంగా ఉన్నారని గుర్తుచేశారు. ప్రస్తుతం ఇళ్లు మంజూరైన వారు కూడా నాణ్యమైన ఇళ్లు నిర్మించుకుని కుటుంబాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఇళ్ల నిర్మాణాలతో మేస్త్రీలు, కూలీలు, పెయింటర్లు, నిర్మాణ సామగ్రి వ్యాపారులకు ఉపాధి లభిస్తుందని, స్థానిక ఆర్థిక వ్యవస్థకు మేలు జరుగుతుందని తెలిపారు. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో కొత్త పెన్షన్ల కోసం సుమారు 3,100 దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేశామని, అర్హులకు త్వరలో పెన్షన్లు అందిస్తామని వెల్లడించారు. అర్హులైన పేదలు, వృద్ధులకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎఐసిసి సభ్యులు సర్వోత్తమ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ వీణరెడ్డి, పిడి హౌసింగ్ జబ్బర్ మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీఉల్లా, ఎఎంసి వైస్ చైర్మన్ గట్టు శ్రీను, ఫ్లోర్ లీడర్ వేణు గోపాల్, వెలుగు వెంకన్న కౌన్సిలర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గుంతలు తవ్వి నిర్లక్ష్యం ఎవరిది..?

కొడిమ్యాల, నేటిధాత్రి: సిసి రోడ్ మధ్యలో మరమ్మతుల కోసం గుంతలు నింపడం కోసం తవ్వి వారం రోజులు అవుతున్న ఆవని వదిలేయడంతో ఎస్సీ కాలనీ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలో సిసి రోడ్డు పైన మరమ్మతుల కోసం గుంతలు నింపడానికి గ్రామంలో తవ్విన గుంతలు ఒక రోజులో నింపారు. కానీ ఎస్సీ కాలనీలో తవ్విన గుంతలు వారం రోజులు అయిపోతున్న నింప పోవడంతో గ్రామ ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

ఎస్సీ కాలిని లో తవ్విన గుంతలను త్వరగా పూర్తి చేయాలని సంబంధించిన అధికారులను, గ్రామ కార్యదర్శిని ప్రజలు కోరుకుంటున్నారు.

గంజాయి స్మగ్లర్ల గుట్టురట్టు చేసిన కోదాడ పోలీసులు: భారీగా పట్టివేత!

కోదాడ, నేటిధాత్రి: పట్టణ పరిధిలో భారీగా గంజాయి పట్టుబడింది. సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణ పరిధిలోని దుర్గాపురం స్టేజి వద్ద శనివారం సాయంత్రం పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో ఇద్దరు వ్యక్తుల వద్ద నుంచి 120 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమండ్రి నుంచి కేఏ 03 ఎంజే 4712 నంబర్ గల కారులో ఇద్దరు వ్యక్తులు గంజాయిని బెంగళూరుకు తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు విశ్వసనీయ సమాచారం ఆధారంగా అప్రమత్తమైన కోదాడ పట్టణ పోలీసులు దుర్గాపురం స్టేజి వద్ద కారును అడ్డగించి అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కారును తనిఖీలు నిర్వహించి 120 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి ఎక్కడి నుంచి తీసుకొచ్చారు, ఎవరికి సరఫరా చేసేందుకు తరలిస్తున్నారు అనే అంశాలపై పోలీసులు విచారణ చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల విచారణ అనంతరం వెల్లడికానున్నాయి.

31 వ వార్డు ఇంచార్జ్ బీఆర్ఎస్ చలిగంటి వెంకట్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఓట్లు నమోదు

కోదాడ, నేటి ధాత్రి: వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కోదాడ పట్టణంలో ఓటు నమోదు కార్యక్రమాన్ని శనివారం ముమ్మరంగా నిర్వహించారు. కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షుడు నయీం అధ్యక్షతన 31 వ వార్డు ఇన్చార్జ్ చలిగంటి వెంకట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయకర్త మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి ఈ ఓటు నమోదు కార్యక్రమంలో పాల్గొని దిశా నిర్దేశం చేశారు. వార్డులోని అర్హులైన పట్టభద్రులందరూ తమ ఓటును నమోదు చేసుకునేలా వారితోపాటు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంపేట ఉపేందర్, 16వ వార్డు ఇంచార్జ్ కరిముల్లా బాబా, 35వ వార్డు ఇంచార్జ్ బత్తుల ఉపేందర్, నాయకులు కార్యకర్తలు కందుల శ్రీకాంత్, పొదిల క్రాంతి, పిట్టల భాగ్యమ్మ, 12వ వార్డు ఇంచార్జ్ రాజేష్, లాజర్, జానీ, సిద్దు, రమేష్, బొల్లం రాజశేఖర్ తదితరు నాయకులు కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

వరంగల్ జిల్లా బీజేపీ స్పోర్ట్స్ సెల్ కో-కన్వీనర్‌గా ఆడెపు అనిల్

వరంగల్, నేటిధాత్రి: భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా స్పోర్ట్స్ సెల్ కో-కన్వీనర్‌గా వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన ఆడెపు అనిల్ నియమితులయ్యారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, జిల్లా ప్రభారి కొండపల్లి శ్రీధర్‌రెడ్డి సూచనల మేరకు జిల్లా పరిధిలోని వివిధ సెల్‌లకు కన్వీనర్లు, కో-కన్వీనర్లను నియమించారు. ఈ నియామకాలు తక్షణవే అమల్లోకి వస్తాయని పార్టీ వర్గాలు వెల్లడించాయి. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 19వ డివిజన్‌కు చెందిన ఆడెపు అనిల్ గత కొన్నేళ్లుగా బీజేపీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ తనవంతు పాత్ర పోషిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు జిల్లా స్పోర్ట్స్ సెల్ కో-కన్వీనర్ బాధ్యతలు అప్పగించారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన నైన్ పాక ప్రభుత్వ స్కూలు విద్యార్థులు.

చిట్యాల, నేటిధాత్రి: భూపాలపల్లి జిల్లా స్థాయిలో నిర్వహించిన ఫోక్ డాన్స్ (జానపద నృత్య) పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,నైన్ పాక విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ ఘన విజయంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై పాఠశాల కీర్తి ప్రతిష్ఠలను ఇనుమడింపజేశారని పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎం సుధాకర్ గారు తెలియజేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన అభినందన సభలో మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీ గట్టు రఘు గారి మార్గదర్శకత్వంలో విద్యార్థినులు ఫోక్ డాన్స్ పోటీలలో మండల స్థాయిలో జిల్లా స్థాయిలో తమ నృత్య నైపుణ్యాన్ని అద్భుతంగా ప్రదర్శించి ప్రథమ స్థానంతో పాటు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం నైన్ పాక పాఠశాల ప్రస్థానంలో ఇదొక మైలురాయి అని కొనియాడుతూ ఉపాధ్యాయుడిని మరియు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రణీత,పల్లవి,ప్రవీణ్ కుమార్, ప్రసాద్, నాగరాజ్, లోక శ్రీనివాస్, కోటేశ్వరరావు, రఘునాథ్, ఓదెలు, సిఆర్పి తిరుపతి, విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

జాతీయ ఐక్యతే దేశానికి పునాది:

▶▶ జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య

▶▶ క్యాతనపల్లి లో ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలు....

రామకృష్ణాపూర్, నేటిధాత్రి: జాతీయ ఐక్యతే దేశానికి పునాది అని జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య పేర్కొన్నారు. శనివారం క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య ఆధ్వర్యంలో, చైర్ పర్సన్ గొడిసెల సంధ్యారాణి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశంతో పాటు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం (రాష్ట్రీయ ఏకతా దివస్) కార్యక్రమాలను నిర్వహించారు. ముందుగా క్యాతనపల్లి మున్సిపాలిటీ కౌన్సిల్ సాధారణ సమావేశం 34 అంశాలతో కూడిన ఎజెండాను మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ జి. ఆరిఫ్ ప్రతిపాదించి, కౌన్సిల్ సభ్యులకు చదివి వినిపించారు.



అనంతరం ఎజెండాలోని అంశాలపై చర్చించి, కౌన్సిల్ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యత దినోత్సవం (రాష్ట్రీయ ఏకతా దివస్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ సమగ్రత, ఐక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని సంకల్పిస్తూ కౌన్సిల్ సభ్యులు, కార్యాలయ సిబ్బందితో జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ మిట్టపల్లి సరిత, కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చందుర్తిలో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

చందుర్తి, నేటిధాత్రి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ కార్యదర్శి బొల్లేని మేఘన్ రావు, చందుర్తి మండల కన్వీనర్ పోంచెట్టి నిఖిల్, కో-కన్వీనర్ న్యాత సాయి నవీన్ కుమార్, కళాశాల అధ్యక్షుడు మంకా మనోజ్, ఉపాధ్యక్షుడు తిప్పాని మనోజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశ ఐక్యత, సమగ్రత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల చందుర్తి విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని పలు ప్రాంతాల్లో కూడా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను నిర్వహించారు.

మహిళా బాధితురాలి గోడు విన్న వరంగల్ జిల్లా కలెక్టర్!

"నేటిధాత్రి" కథనానికి రెండున్నర గంటల్లోనే స్పందన

- అధికారుల ద్వారా వివరాల సేకరణ.. ఇరువర్గాలతో మాట్లాడిన స్థానిక పోలీసులు
- రేపు పెద్దమనుషుల సమక్షంలో ఇరువర్గాల చర్చలకు నిర్ణయం
- దివ్యకు న్యాయం దిశగా చొరవ.. రెండున్నర గంటల్లో స్పందించిన వరంగల్ కలెక్టర్ మేడంకు ధన్యవాదాలు!

వరంగల్, నేటిధాత్రి:
న్యాయం కోసం రెండు రోజులుగా భర్త ఇంటి ఎదుట టెంట్ వేసుకుని నిరసన చేస్తున్న బాధితురాలు దివ్య వ్యవహారంపై వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వేగంగా స్పందించారు. మహిళా బాధితురాలి ఆవేదనను నేటిధాత్రి ప్రతినిధి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన రెండున్నర గంటల్లోపే ఆమె స్పందించి, అధికారుల ద్వారా వివరాలు సేకరించినట్లు వెల్లడించారు. బాధితురాలి సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు.

కలెక్టర్ చొరవతో కదిలిన యంత్రాంగం!

శివనగర్‌లో భర్త ఇంటి ఎదుట దివ్య చేపట్టిన నిరసన, ఆమె చేస్తున్న ఆరోపణలు, న్యాయం కోసం చేస్తున్న పోరాటాన్ని నేటిధాత్రి ప్రతినిధి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన కలెక్టర్ అధికారుల ద్వారా సమాచారం తెలుసుకున్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్ సీఐ ఆధ్వర్యంలో ఇరువర్గాలను పిలిపించి మాట్లాడినట్లు వివరించారు.

రేపు పెద్దమనుషుల సమక్షంలో చర్చలు!

ఆదివారం ఇరువర్గాలు తమ పెద్దమనుషుల సమక్షంలో మరోసారి మాట్లాడుకుని సమస్యను పరిష్కరించుకునే దిశగా చర్చలు జరపనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అధికార యంత్రాంగం ఈ వ్యవహారంపై దృష్టి సారించడంతో బాధితురాలికి న్యాయం జరుగుతుందనే ఆశలు వ్యక్తమవుతున్నాయి.

స్పందనకు అభినందనలు.. పరిష్కారంపై ఆశలు!

మహిళా సాధికారత గురించి మాట్లాడటమే కాకుండా, కష్టాల్లో ఉన్న మహిళ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పుడు తక్షణమే స్పందించడం అభినందనీయమని స్థానికులు భావిస్తున్నారు. ముఖ్యంగా రెండున్నర గంటల వ్యవధిలోనే సమాచారం సేకరించి, పోలీసుల ద్వారా ఇరువర్గాలతో మాట్లాడించిన కలెక్టర్ చొరవ చర్చనీయాంశంగా మారింది.
అయితే దివ్య చేస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, ఆమెకు న్యాయం జరిగేలా చూడటమే అసలైన లక్ష్యం. రేపు జరగనున్న చర్చల్లో సమస్యకు పరిష్కారం లభిస్తుందా? బాధితురాలి పోరాటానికి న్యాయం దక్కుతుందా? అన్నది వేచి చూడాలి.

మహిళల పాలనలోనే.. మహిళకు అన్యాయమా?

- అధికార పీఠాలపై మహిళలు.. రోడ్డుపై బాధితురాలు!
- మహిళా అధికారుల మౌనం.. దివ్యకు శాపమా?
- రెండు రోజులుగా ధర్నా.. స్పందించని మహిళా నేతలు!
- పద్మశాలి సంఘాలు ఎక్కడ?
- న్యాయం కోసం దివ్య ఒంటరి పోరాటం!
- మహిళా సాధికారత మాటలకేనా? దివ్యకు అండగా నిలిచేదెవరు?
- కలెక్టర్, సీపీ, ఎమ్మెల్యే, డీసీపీ, కూడా చైర్‌పర్సన్..అంతా మహిళలే.. అయినా దివ్య గోడు వినేదెవరు?
- పద్మశాలి సంఘాల పెద్దలు, మహిళా నాయకులు ఏమయ్యారు?
- సొంత సామాజిక వర్గ మహిళకే అండ కరువైందా?

వరంగల్, నేటిధాత్రి:
మహిళా సాధికారత గురించి ప్రసంగాలు చేసే నాయకులు, మహిళల హక్కుల కోసం పోరాడుతున్నామని చెప్పుకునే సంఘాలు.. ఒక మహిళ రెండు రోజులుగా న్యాయం కోసం రోడ్డెక్కితే ఎందుకు మౌనం వహిస్తున్నాయి? వరంగల్ శివనగర్‌లో భర్త ఇంటి ఎదుట టెంట్ వేసుకుని నిరసన కొనసాగిస్తున్న దివ్య పరిస్థితి ఇప్పుడు అధికార యంత్రాంగం, మహిళా సంఘాల స్పందనను ప్రశ్నిస్తోంది.
వరంగల్ జిల్లా కలెక్టర్ మహిళ.. పోలీస్ కమిషనర్ మహిళ.. వరంగల్ తూర్పు ఎమ్మెల్యే మహిళ.. ఖుఖూ చైర్‌పర్సన్ మహిళ.. సెంట్రల్ జోన్ డీసీపీ కూడా మహిళే. ఇంతమంది మహిళా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ఉన్నప్పటికీ, ఒక బీసీ మహిళ రెండు రోజులుగా నిరసన కొనసాగిస్తున్నా కనీసం ఆమె సమస్యపై స్పందన కనిపించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. బాధితురాలు చేస్తున్న ఆరోపణలపై విచారణ జరిపి, ఆమెకు న్యాయం జరిగేలా చొరవ తీసుకోవాల్సిన బాధ్యత నాయకులపై లేదా?

పద్మశాలి సంఘాల పెద్దలు ఏమయ్యారు?

పద్మశాలి సంఘం.. ప్రొఫెషనల్ పద్మశాలి సంఘం.. మహిళా పద్మశాలి నాయకత్వం అంటూ వివిధ పేర్లతో సంఘాలు, వేదికలు ఏర్పాటు చేసుకుంటున్న పెద్దలు ఇప్పుడు ఎక్కడున్నారు?
అదే సామాజిక వర్గానికి చెందిన ఒక మహిళ తనకు జరిగిన అన్యాయంపై న్యాయం కోసం పోరాడుతుంటే కనీసం పరామర్శించేవారు కూడా కరువయ్యారా?
సభలు, సమావేశాలు, సంఘ కార్యక్రమాలకే పరిమితమా సామాజిక బాధ్యత? కష్టాల్లో ఉన్న తమ వర్గ మహిళకు అండగా నిలవాల్సిన సమయం కాదా?

ఇప్పటికైనా స్పందిస్తారా?

దివ్య చేస్తున్న ఆరోపణల్లో వాస్తవాలు ఏమిటన్నది పోలీసుల విచారణలో తేలాలి. అయితే న్యాయం కోసం పోరాడుతున్న బాధితురాలి గోడు వినడం, ఆమెకు చట్టపరమైన సహాయం అందేలా చూడటం మాత్రం అధికారుల బాధ్యత. ఇప్పటికైనా మహిళా అధికారులు స్పందిస్తారా?
పద్మశాలి సంఘాల పెద్దలు, మహిళా నాయకులు బాధితురాలికి అండగా నిలుస్తారా? లేక దివ్య పోరాటాన్ని పట్టించుకోకుండా మౌనంగానే ఉండిపోతారా? అన్నది వేచి చూడాలి.

నర్సంపేట సబ్ ట్రెజరీలో ఉద్యోగుల సెలవులపై చర్చ?

- 20 రోజులుగా ముగ్గురే హాజరు.. నలుగురు ఉద్యోగులు లీవ్‌లోనే!
- కార్యాలయం అవినీతి ఆరోపణల వేల ఉద్యోగుల సెలవులపై అనుమానాలు?
- స్తంభించిన పెన్షనర్లు, ఉద్యోగుల బిల్లుల క్లియరెన్స్
- పట్టించుకోని ఉన్నతాధికారులు.. విచారణకు డిమాండ్

నర్సంపేట, నేటిధాత్రి:
వరంగల్ జిల్లా నర్సంపేట సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఉద్యోగుల తీరు తీవ్ర వివాదాస్పదమవుతోంది. కార్యాలయంలో ఉన్న మొత్తం ఏడుగురు సిబ్బందిలో ఏకంగా నలుగురు గత 20 రోజుల నుండి వరుస సెలవుల్లో ఉండటం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. గత కొద్దిరోజులుగా ఈ కార్యాలయంలో బిల్లుల ఆమోదం కోసం పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దళారుల ప్రమేయం, పర్సంటేజీల వ్యవహారంపై ఫిర్యాదులు వెల్లిన నేపథ్యంలో ఉన్నతాధికారుల తనిఖీలు, విచారణ భయంతోనే ఏకకాలంలో 60 శాతానికి పైగా సిబ్బంది లీవ్‌ల పేరిట ముఖం చాటేశారనే అనుమానాలు బలపడుతున్నాయి.

అస్తవ్యస్తంగా విధి నిర్వహణ.. బాధితుల అవేదన..

నలుగురు ఉద్యోగులు ఒకేసారి సుదీర్ఘ సెలవుల్లో వెళ్లడంతో కార్యాలయ నిర్వహణ పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. అందుబాటులో ఉన్న ముగ్గురు సిబ్బందితోనే ఆఫీసు వ్యవహారాలు నడుస్తుండటంతో పనులు నత్తనడకన సాగుతున్నాయి. రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ బిల్లులు, వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగుల వేతన సర్దుబాట్లు, ఇతర అత్యవసర బిల్లులు వారాల తరబడి పెండింగ్‌లో పడిపోతున్నాయి. పనుల కోసం ప్రతిరోజూ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తోందని విశ్రాంత ఉద్యోగులు, బాధితులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.
ఒకే ఆఫీసు నుంచి అంతమంది ఉద్యోగులకు ఒకేసారి సెలవులు మంజూరు చేయడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉన్నతాధికారుల అండదండలు ఉన్నందునే ఉద్యోగులు విధులకు గైర్హాజరవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ఉన్నతాధికారులు స్పందించి నర్సంపేట సబ్ ట్రెజరీపై ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేస్తున్నారు. సెలవుల వెనుక ఉన్న అసలు కారణాలతో పాటు అవినీతి ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని నర్సంపేట ప్రజలు కోరుతున్నారు.

అనారోగ్య కారణాలతో ఉద్యోగులు సెలవులు పెట్టారు

కార్యాలయంలో విధులు 7 మంది ఉద్యోగులు నిర్వర్తిస్తున్నాము. వివిధ అనారోగ్య కారణాలతో నలుగురు ఉద్యోగులు సెలవులపై వెళ్లారు. కార్యాలయంలో నిర్వహించాల్సిన పనులను విధిగా నిర్వర్తిస్తున్నాము. మా కార్యాలయంలో మరో ఇద్దరు ఉద్యోగులు విధుల్లో చేరాల్సి ఉన్నది అని నర్సంపేట ఏటిఓ చంద్రకళ వివరణ ఇచ్చారు.

వివరణ ఇస్తున్న ఏటీఏ చంద్రకళ

విద్య పేరుతో వ్యాపారం.. తల్లిదండ్రులకు ఫీజుల భారం!



ఫీజులు కట్టకపోతే పరీక్షలకు నో ఎంట్రీనా?

- చదువు ఒకవైపు.. ఫీజుల భారం మరోవైపు!
- ఫీజుల బకాయిల పేరుతో విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్నాయనే ఆరోపణలు

పరకాల,నేటిధాత్రి:
పరకాల పట్టణంలో గల ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల వసూళ్లు తల్లిదండ్రులకు భారంగా మారుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ,కొన్ని విద్యాసంస్థల్లో అందుకు తగిన సౌకర్యాలు కల్పించకుండానే అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థులు ఆటలు ఆడుకునేందుకు సరైన గ్రౌండ్ సౌకర్యాలు లేకపోవడం,ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలు ఉన్నప్పటికీ ఫీజుల వసూళ్ల విషయంలో మాత్రం యాజమాన్యాలు వెనక్కి తగ్గడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఫీజులు పూర్తిగా చెల్లిస్తేనే విద్యార్థులను పరీక్షలకు అనుమతిస్తామంటూ కొన్ని విద్యాసంస్థల యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. దీంతో పిల్లల చదువుల కోసం తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంటోంది. విద్యార్థులకు అవసరమైన కనీస వసతులు కల్పించకుండా అధిక ఫీజులు వసూలు చేయడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఫీజుల పేరుతో తల్లిదండ్రులపై భారం మోపుతున్న విద్యాసంస్థలపై సంబంధిత విద్యాశాఖ అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రైవేట్ విద్యాసంస్థల్లో క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించాలి. ఫీజుల వసూళ్లు,విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులు,ఫీజుల బకాయిల పేరుతో పరీక్షలకు అనుమతి నిరాకరిస్తున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టాలి. విద్య పేరుతో తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని పరకాల పట్టణ ప్రజలు,విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

మహిళా సంఘాలను ఆకస్మిక తనిఖీలు చేసిన అధికారులు

శాయంపేట, నేటిధాత్రి:
శాయంపేట మండలం మాందారి పేట గ్రామంలో మహిళా సంఘాలకు సంబంధించిన వివరాలను తెలుసుకోవడానికి అధికారులు తనిఖీ చేశారు సాధారణంగా నిధుల పారదర్శకతను రికార్డుల పరిశీలన లేదా అక్రమాలకు అడ్డు కట్టడానికి అధికారులు నిర్వహిస్తారు మహిళా సంఘాలకు సంబంధించి గ్రూపులోని పొదుపు డబ్బులు డ్రా చేసుకోవడం డాటాను అధికారులు తీసుకున్నారు అదేవిధంగా 27 గ్రూపులు 250 మంది మహిళలను సంబంధించిన రికార్డులను మహిళల యొక్క వాంగ్మూ లాలను పరిశీలించారు అధికారులు మాట్లాడుతూ మహిళల సంఘాల రిజిస్టర్లు వారి డాటాను సమావేశాలు ఏర్పాటు చేయకుండా డబ్బులు డ్రా చేయడం, గ్రూపు సమా వేశాలు లేకుండా జీతం డబ్బులు డ్రా చేసుకోవడం సరికాదని అన్నారు ఏదైనా తప్పులు దొరికితే చట్ట పరమైన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, రవీందర్, ఏపిఎం, హరికృష్ణ మల్లేశం, మహిళలు పాల్గొన్నారు

ఘనంగా దుర్గమ్మ బోనాలు

ఆళ్లపల్లి , నేటిధాత్రి:
మండలంలోని మార్కోడు గ్రామంలో దుర్గమ్మ ఆలయంలో బోనాల పండుగ వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి.
దుర్గమ్మ విగ్రహ ప్రతిష్టాపన పూర్తయిన సందర్భంగా గ్రామస్తులు ఆలయాన్ని రంగురంగుల తోరణాలు, పూలతో అందంగా అలంకరించారు. ఉదయం నుంచే అమ్మవారికి అభిషేకాలు, కుంకుమ పూజలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళా భక్తులు సంప్రదాయ బద్ధంగా తలపై బోనాలు ఎత్తుకొని, డప్పు వాయిద్యాల నడుమ ఆలయానికి చేరుకుని అమ్మవారికి బోనాలు సమర్పించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు గ్రామ పెద్దలు, యువకులు సహకరించారు.

ప్రారంభం కాని ప్రాజెక్టులో లక్షన్నర కోట్ల అవినీతా?

ఆధారాలుంటే బయటపెట్టాలి: కేటీఆర్‌కు రాయపురం సాంబయ్య సవాల్

వరంగల్, నేటిధాత్రి:
ఇంకా ప్రారంభం కాని ప్రాజెక్టులో రూ.లక్షన్నర కోట్ల అవినీతి జరిగిందంటూ బీఆర్ఎస్ నాయకుడు కేటీఆర్ చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు చూపాలని కాంగ్రెస్ నాయకుడు రాయపురం సాంబయ్య సవాల్ విసిరారు. కేవలం రూ.100 కోట్లతో చేపట్టాల్సిన ప్రాజెక్టులో రూ.లక్షన్నర కోట్ల అవినీతి ఎలా జరిగిందో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.
అవినీతికి అలవాటుపడిన వారు అవినీతి గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని సాంబయ్య విమర్శించారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులతో ప్రజలు అల్లాడుతున్న సమయంలో ప్రతిపక్షంగా వారికి అండగా నిలవాల్సిన బాధ్యతను బీఆర్ఎస్ విస్మరిస్తోందని ఆరోపించారు. ప్రజా సమస్యలపై పోరాడాల్సిన సమయంలో అసత్య ప్రచారాలతో తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో మళ్లీ రాజకీయంగా పట్టు సాధించాలన్న బీఆర్ఎస్ ఆశలు నెరవేరవని, ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని రాయపురం సాంబయ్య పేర్కొన్నారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999